Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 23 మార్చి, 2025



## రుణమాఫీ రూ.2 లక్షల వరకే!

అంతకన్నా ఎక్కువ ఉంటే మాఫీయే లేదు.. 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ పూర్తి

గత ప్రభుత్వం చేసిన మాఫీ 3500 కోట్లే: తుమ్మల

హైదరాబాద్, మార్చి 22: రైతు రుణమాఫీకి సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. రూ.2 లక్షల వరకు రుణం ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పామని, వారందరికీ పూర్తి చేశామని అన్నారు. రూ.2 లక్షలకు పైన రుణం ఉన్న వారికి రుణమాఫీ ఉండదని చెప్పారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ, "రైతుల అప్పులు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మా ప్రభుత్వం రుణమాఫీ నిర్ణయం తీసుకుంది. రుణమాఫీపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. అదేంటంటే.. రూ.2 లక్షల వరకే రుణమాఫీ. దీనికి సంబంధించి 25 లక్షల కుటుంబాల లెక్కలు మా దగ్గరకు చేరాయి. వారికి రూ.20,616 కోట్ల మాఫీ నిధులు జమ చేశాం. రూ.2 లక్షలకుపైన రుణమాఫీ లేదు" అని అన్నారు.



# మరో 25 ఏండ్ల దాకా డీలిమిటేషన్ వద్దు

- సమాఖ్యవాదానికి ముప్పు: తమిళనాడు సీఎం స్టాలిన్
- సుప్రీంలో పోరుకు సిద్ధమైన ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- చెన్నైలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అఖిలపక్ష సమావేశం
- దీన్ని ఎప్పటికీ అనుమతించొద్దు: కేరళ సీఎం పినరయి విజయన్
- హిందీయేతర రాష్ట్రాలకు నష్టం: పంజాబ్ సీఎం మాన్
- ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే: తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై

**చెన్నై, మార్చి 22:** డీలిమినేటషన్‌ను 1971 జనాభా లెక్కల ఆధారంగా మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని జాయిం ట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. డీలిమిటేషన్‌లో పారదర్శక తను డిమాండ్ చేస్తూ 25ఏళ్లపాటు వాయిదా వేయాలనే తీర్మానానికి జేఏసీ ఆమోదం తెలిపింది. జనాభా ఆధారిత డీలిమిటేషన్‌కు వ్యతిరేకిస్తూ న్యాయబద్ధమైన డీలిమిటేషనే లక్ష్యంగా సీఎం స్టాలిన్ నాయకత్వంలో చెన్నైలోని జమక్కల్ కవింగ్నర్ హాల్ వేదికగా శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిది స్టాలిన్, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా మొత్తం 123 రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా భేటీని 'జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్'గా పిలుద్దామని స్టాలిన్ ప్రతిపాదించగా నేతలు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం 7 ముఖ్యాంశాలతో కూడిన తీర్మాన ముసాయిదాను డీఎంకే పార్లమెంటరీ నేత కనిమొళి చదివి వినిపించగా జేఏసీ దానికి ఆమోదం తెలిపింది. అలాగే కేంద్ర ప్రభు త్వం తమ ఆందోళనలను పరిగణలోకి తీసుకోకుండా జనాభా ఆధారిత డీలిమిటేషన్‌పై మొండిగా ముందుకు వెళ్తే ప్రభుత్వ నిర్ణయంపై సుప్రీం కోర్టులో పోరాడాలని పంజాబ్ సహా బీజేపీయేతర దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.

### సమాఖ్యవాదానికి ముప్పు

జనాభా ఆధారిత డీలిమిటేషన్ వల్ల చట్టాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుందని అఖిలపక్ష సమావేశంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ – మిగతా 2వ పేజీలో

### అఖిలపక్ష నేతలు నిజంగానే ఆందోళన చెందుతున్నారా?: ఆర్ఎస్ఎస్ నేత అరుణ్ కుమార్

డీలిమిటేషన్‌పై అఖిలపక్ష నేతలు నిజంగానే ఆందోళన చెందుతున్నారా? లేక రాజకీయ ప్రయోజనం కోసం చర్చల్లో పాల్గొన్నారా? అని ఆర్ఎస్ఎస్ సంయుక్త ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ప్రశ్నించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా చెన్నై వేదిక గా జరిగిన అఖిలపక్ష సమావేశంపై ఆయన స్పందించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇంకా డీలిమిటేషన్‌ను ప్రారంభించనందున ఇలాంటి చర్చలకు దూరం గా ఉండాలని అఖిలపక్ష నేతలకు సూచించారు. డీలిమిటేషన్‌పై చర్చల్లో పాల్గొంటున్న వాళ్లు తమ రాజకీయ ఎజెండా కోసం చర్చల్లో పాల్గొన్నారా? నిజంగానే తమ ప్రాంత ప్రయోజనాల కోసం చర్చల్లో పాల్గొన్నారా? అనే విషయంపై ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. డీలిమిటేషన్‌పై కేంద్రం చర్య లు ప్రారంభించిందా? అని స్టాలిన్‌ను ప్రశ్నించాలని మీడియాకు సూచించారు.



# తెలంగాణ సంపదపై గుంటనక్కల్లా కన్నేశారు

**పార్టీ కార్యకర్తలతో మాజీ సీఎం కేసీఆర్**

### బీఆర్ఎస్‌లో అందరూ కేసీఆర్‌లే.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
### ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?
### నన్ను ఓడించి ఇప్పుడు 'కేసీఆర్ అన్నా' అంటే ఎలా!?
### కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?: కేసీఆర్
### ఎర్రవల్లికి చేరిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర

**సిద్ధిపేట, మార్చి 22:** బీఆర్‌ఎస్ పార్టీలో ప్రతి ఒక్కరూ కేసీఆర్‌లా తయారు కావాలని, వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అని కార్యకర్తలకు మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ఎండిన రైతుల పంటలకు గోదావరి నీళ్లు విడుదల చేయాలంటూ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన పాదయాత్ర శనివారం సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌కు చేరుకుంది. 200మందితో 180 కిలోమీటర్లు, వారం రోజుల పాటు సాగిన పాదయాత్ర గురించి తెలుసుకున్న కేసీఆర్ చందర్‌తో పాటు కార్యకర్తలను అభినందించి మాట్లాడారు. ఏపీలో కూటమి లేకపోతే టీడీపీ అధికారంలోకి వచ్చేది కాదని చెప్పారు. గత సంవత్సరం ఈ సమయానికి నిండు కుండలా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులు నేడు ఎందుకు ఎండిపోయాయో సమాజానికి తెలియజేసేందుకు పాదయాత్ర చేపట్టడాన్ని అభినందించారు. 'కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను జాగ్రత్తగా నిలబెట్టుకున్నాం. ప్రజలు ఏం అనుకున్నారో కానీ కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. అది వాళ్ల ఇష్టం. కానీ దాని ఫలితం లోకం చూస్తుంది' అని కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే సాగు, తాగు నీటి సమస్య తలెత్తిందన్నారు. రాష్ట్ర పాలకులు సాగునీటిని ఆర్థిక సమస్యగా చూస్తున్నారని, భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజల శ్రేయస్సును పరిగణలోకి తీసుకుని ప్రభుత్వాలు పనిచేయాలని సూచించారు. నీటిని ఖర్చుకు లింకు ఆలోచన చేయడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయ స్థిరీకరణ కోసం పటిష్టమైన కార్యాచరణను అమలు చేసి వ్యవసాయ అభివృద్ధిగా పాలనా సాగిందన్నారు. ప్రాజెక్టుల ద్వారా పొలాలకు సాగు నా విద్యుత్ అందించినట్లు గుర్తు చేశారు. పెట్టుబడి సాయం ఇచ్చి, పం ధాన్యా గిట్టు బాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. అందుకే పదేళ్ల పాటు రైతులు, ప్రజలు ఏలాంటి ఇబ్బందులు పడలేదని చెప్పారు. ఎండకాలంలో కూడా మత్తడి దూ జలాశయాల్లో ఇప్పుడేందుకు నీళ్లు లేవు అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పల్లెల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వాళ్లకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని, ఇప్పటి ప్రభుత్వం వారి బతుకు దెరువు మీద మట్టికొట్టి ఇండ్లను కూల్చిందని విమర్శించారు. తెలంగాణ సమా ఇకనైనా తెలి ఆలోచన చేయాలని కోరారు. తెలంగాణకు – 2వ పేజీలో



## ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**హైదరాబాద్, మార్చి 22:** ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం, వారికి పీఆర్‌ఏసీ వర్తింపు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తింపు, యూనియన్ల పునరుద్ధరణ తదితర హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. వీటిని ఎప్పటి వరకు అమలు చేస్తారని ఆయన

2వ పేజీలో ⏭

## ఆర్టీసీ విలీనంపై కమిటీని మరోసారి సమావేశపరుస్తాం

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

ఆర్టీసీ విలీనంపై ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీని మరోసారి సమావేశపర్చి దానికి సంబంధించిన కార్యాచరణ వెల్లడిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులతో ఓవర్ టైమ్ పనిచేయించడం లేదని.. ఒకవేళ అదనపు గంటలు పనిచేస్తే మరుసటి రోజు సెలవు ఇస్తున్నామన్నారు. కారుణ్య నియమాకాలు గత ప్రభుత్వ విధానాల ప్రకారమే చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల కోసం యాప్ తీసుకొస్తామన్నారు. నగరంలో కొత్తగా డీజిల్, పెట్రోల్ ఆ టోలను అనుమతించడం లేదన్నారు.

## ఐదెకరాల భవంతిలో సీతక్క.. 500 గజాల ఇంట్లో నేను..

**పంట బోనస్.. పెద్ద బోగస్**
**మంత్రి సీతక్కపై కౌశిక్‌రెడ్డి ఫైర్**



**హైదరాబాద్, మార్చి 22:** మంత్రి సీతక్క ఐదు ఎకరాల భవంతిలో ఉంటున్నారని, తాను 500 గజాల ఇంట్లో ఉంటున్నానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న పంట బోనస్, రైతు భరోసా పెద్ద బోగస్ అని ఆరోపించారు. మంత్రి సీతక్క ములుగు నియోజకవర్గంలో తిరగడం లేదని.. అందుకే రైతుల కష్టాలు ఆమెకు తెలియడం లేదని తెలిపారు. తమ నియో జకవర్గాల్లో తిరిగి.. ఎవరెక్కువ ప్రజలకు అందుబాటులో ఉం టారో తెలుసుకుందామన్న మంత్రి సీతక్క విసిరిన సవాల్‌ను తాను స్వాగతిస్తున్నట్టు కౌశిక్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక రూ.12 వేలతో సరిపెట్టారని విమర్శించారు. తన నియోజకవర్గంలో చాలా మంది రైతులకు రుణాలు మాఫీ కాలేదన్నారు. తాను సీతక్క గురించి అమర్యాదగా మాట్లాడలేదని, ఒకవేళ అలా మాట్లాడినట్టు అనిపిస్తే వెనక్కి తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. అయితే మంత్రి సీతక్క తనకు అక్క లాంటిదని కౌశిక్‌రెడ్డి అనడంతో.. స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పందిస్తూ ఆమె అందరికీ అక్కలాంటిదన్నారు.

## తమ్ముడూ నా లైఫ్ స్టైల్ వేరు నీ లైఫ్ స్టైల్ వేరు

**వైఎస్ఆర్ భవనాన్ని నా కోసం కట్టుకోలేదు**
**హైదరాబాద్‌లో ఉంటే రైతుల గురించి ఏం తెలుస్తది**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి సీతక్క కౌంటర్**



**హైదరాబాద్, మార్చి 22:** 'తమ్ముడూ నా లైఫ్ స్టైల్ వేరు.. నీ లైఫ్ స్టై ల్ వేరు' అంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. తాను హైదరాబాద్‌లో ప్రభుత్వం వసతి కల్పించిన వైఎస్ఆర్ భవనంలో నివసిస్తున్నానని, అది తన కోసం కట్టుకోలేదని, అది ప్ర భుత్వ క్వార్టర్స్ అన్నారు. రైతు బోనస్ ఇస్తామని చెప్పి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని మంత్రి సీతక్క విమర్శించారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఈనెల లోగా ఇస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న కౌశిక్‌రెడ్డికి తమ ప్రభుత్వం రైతుల కోసం ఏం చేస్తుందో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. ములుగు నియోజకవర్గంలో నేను తిరిగినట్టు నువ్వు మీ నియోజకవర్గంలో తిరగ్గలవా అని సవాలు విసిరారు. అందుబాటులో ఎవరుంటారో తేల్చుకుందామన్నారు. మార్చి 31లోగా రైతు భరోసా ఇస్తామన్నారు.



## గుండుసున్నా వచ్చిన పార్టీ గురించి ఏం మాట్లాడాలి?

**సమయం వృథా తప్ప తప్ప ప్రయోజనం లేదు**
**బంగారు తెలంగాణ అంటూ నాశనం చేశారు**
**అసెంబ్లీలో బీఆర్‌ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు**

**హైదరాబాద్, మార్చి 22:** పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చిన పార్టీ గురించి తాను ఏం మాట్లాడాలని, ఒకవేళ మాట్లాడినా టైమ్ వేస్ట్ అవుతుందని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం అసెంబ్లీలో హ్యామ్ రోడ్లపై జరిగిన చర్చ సందర్భంగా బీఆర్‌ఎస్ సభ్యులు హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం నడిచింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌పై కోమటిరెడ్డి ఫైర్ అయ్యారు. హ్యామ్ రోడ్లను పీపీపీ మోడల్‌లో నిర్మించడం లేదని, దీని మీద తాను సమాధానం చెప్పినా.. బీఆర్‌ఎస్ అర్థం చేసుకోకపోతే తానేమీ చేయలేనన్నారు. హ్యామ్ మోడల్‌ను దేశంలో ప్రస్తుతం 8 రాష్ట్రాలు అమలు చేస్తున్నా యన్నారు. బంగారు తెలంగాణ అంటూ రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. బీఆర్‌ఎస్ సర్కారు పదేండ్లలో నిర్మించిన రోడ్లను.. తాము ఏడాది కాలంలోనే వేసినట్టు చెప్పారు. 2017లో ఉప్పల్ ఎలివేటర్ కారిడార్‌కు గెజిట్ వచ్చినా బీఆర్‌ఎస్ ఎందుకు నిర్మించలేదన్నారు. తాము 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ పూర్తి చేస్తున్నామన్నారు. ఆర్అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ప్రశాంత్‌రెడ్డి నల్లగొండకు రూ.200 కోట్ల విలువైన రోడ్లు ఇచ్చామంటున్నారని, నిరూపిస్తే సన్మానం చేస్తానన్నారు.

## గుండ్రాంపల్లిలో బర్డ్‌ఫ్లూ కలకలం

- కోళ్లఫారంలోని 2 లక్షల కోళ్ల పూడ్చివేత
- కిలోమీటర్ వరకు రెడ్‌జోన్‌గా ప్రకటన
- నాటుకోళ్లను సైతం చంపేయాలని నిర్ణయం
- వైరస్ వ్యాపించకుండా పశుసంవర్ధక శాఖ చర్యలు



వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 23 మార్చి, 2025

# దక్షిణాది భవిష్యత్‌కు పెను ముప్పు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 22:** డీలిమిటేషన్‌తో దక్షిణాది భవి ష్యత్తు కు పెను ప్రమాదం పొంచిఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆందోళన వ్యక్తంచేశారు. దశాబ్దాల నుంచి దక్షిణాదిపై వివక్ష కొనసాగుతోందన్నారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో జరిగిన సదస్సుకు కేటీఆర్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత డీలిమిటేషన్ విధానానికి ప్రత్యామ్నాయ మార్గాలను అను సరించా లన్నారు. పార్లమెంట్ స్థానాలు యథాతథంగా ఉంచి ఎమ్మెల్యే సీట్లు పెంచాలన్నా రు. ఆయా రాష్ట్రాలు సాధించిన ఆర్థిక ప్రగతి, పరిపాలన విధానాలు, అభివృద్ధి ఆధారంగా డీలిమిటేషన్ జరగాలన్నారు. ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారకూడదని, దక్షిణాదికి శిక్ష కాదు.. ప్రోత్సా హం కావాలని చెప్పారు. దక్షిణాది హక్కు ల కోసం పోరాడకపోతే చరిత్ర క్షమించదని కేటీఆర్ పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గవు అంటే, ఉత్తరాదిన సీట్లు పెరుగుతాయా అని ఆయన ప్రశ్నించారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమైనప్పటికీ భిన్న సంస్కృతులు, అస్తిత్వాలతో కూడుకున్నదన్నా రు. 50 ఏళ్ల పాటు జనాభా ఆధారంగా సీట్ల పెంపును నిలిపివేసి ఇప్పుడు డీలిమిటేషన్ చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులు ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు ఉద్యమం చేశారని, ఢిల్లీలోని మందబలాన్ని ఎదురిస్తూనే.. మరోవైపు సమైక్య రాష్ట్రంలో మెజార్టీ నాయకత్వంపై పోరాటం చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన డీలిమిటేషన్ హామీలను విస్మరించిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల పార్టీలతో కలిసి డీలిమిటేషన్‌పై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీలు మల్లు రవి, బీఆర్ఎస్ పార్టీ నుంచి కేటీఆర్‌తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ మంత్రు లు నిరంజన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంబీర్‌పూర్ రాజు హాజరయ్యారు.

# దక్షిణాది రాష్ట్రాలకు నష్టమే!

## జనాభా నియంత్రణ పాటించడమే పాపమైంది..
## జనాభా ప్రాతిపదికన 'డీలిమిటేషన్' చేస్తే రాజకీయ గళం కోల్పోతాం
## వచ్చే నెలలో హైదరాబాద్‌లో రెండో సమావేశం.. భారీ బహిరంగ సభ!
## చెన్నైలో డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 22:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్వి భజనపై దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ ఆధ్వ ర్యంలో చెన్నైలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.. 1971లో జనాభాను నియంత్రించాలని దేశం తీసుకున్న నిర్ణయాన్ని దక్షిణాది రాష్ట్రాలు తూచ తప్పకుండా అమలుచేయడమే పాపమైందన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థికవృద్ధిని సాధించాయని, జీడీపీ, తలసరి ఆదాయం, ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతులు, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయన్నారు. దేశ ఖజానాకు దక్షిణాది రాష్ట్రాలు పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాయన్నారు. దేశానికి తెలంగాణ రూపాయి ఇస్తే 41 పైసలు మాత్రమే వెనక్కి వస్తోందని, అదే బీహార్ రూపాయి ఇస్తే రూ.9.22 తిరిగివస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోందన్నారు. "మనది ఒకే దేశం.. మనం దానిని గౌరవిస్తాం. కానీ, ఈ పునర్విభజనను అంగీకరించం... ఎందుకంటే ఇది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపు..ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకోవాలి "అని పిలుపు నిచ్చారు. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తమ రాజకీయ గళాన్ని కోల్పోతాయన్నారు.

### పెత్తనాన్ని అంగీకరించం : ఎక్స్‌లో సీఎం రేవంత్ ట్వీట్

సమావేశం ముగిసిన అనంతరం సాయంత్రం..సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో ట్వీట్ చేశారు.."రాజ్యవిస్తరణ కాంక్షతో, రాజకీయ ప్రయోజన ఆకాంక్షతో డీలిమిటేషన్ చేస్తే మౌనంగా ఉండలేం.. డీలిమిటేషన్ అయినా, విద్యావ్యవస్థపై పెత్తనమైనా అంగీకరించం..ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం..ధర్మపోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టింది..ఇక హైదరాబాద్ ఆకారం ఇస్తుంది.."అని అందులో పేర్కొన్నారు.

# బీజేపీపై విషం కక్కడమే వారి ఎజెండా

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22:** నియోజకవర్గాల పునర్విభజ నపై ఆలులేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం..అన్నట్టుగా బీజేపీ వ్యతిరేకపక్షాలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనకు అనుసరించాల్సిన విధివి ధానాలు ఖరారు కాలేదని.. అయి నా దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ డీఎంకే, కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారన్నారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పైకి నియోజకవర్గాల పునర్విభజన అని చెప్తున్నప్పటికీ, వాస్తవానికి వారి ఎజెండా బీజేపీపై విషం కక్కడమేననేది స్పష్టమవుతోందన్నారు. డీఎంకే ప్రజావ్యతిరేకత తప్పించుకోవడానికే డీలిమిటేషన్ పేరిట కుట్రలు పన్ను తోందని, దానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు వంత పాడుతున్నారని ఆరోపించారు. ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగకుండా.. డీలిమిటేష న్ చట్టాన్ని తీసుకొస్తామనే విషయాన్ని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అనేక సందర్భాల్లో స్పష్టం చేశారని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకే..

**చెన్నై, మార్చి 22:** అంతర్రాష్ట్ర వివాదాలు, ప్రభుత్వ అవినీతి, వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే డీలిమిటేషన్ మీటింగ్ పే రుతో స్టాలిన్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆరోపించారు. స్టాలిన్ నాయకత్వంలో చెన్నై వేదికగా శనివారం జరిగిన అఖిలపక్ష సమావేశాన్ని నిరసిస్తూ తమిళనాడు వ్యాప్తంగా బీజేపీ నల్లజెండాలతో నిరసన తెలిపింది. అన్నామలై నల్ల చొ క్కాను ధరించి, తన ఇంటి ముందే నిరస న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ స్కాం, రాష్ట్రంలోని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నాన్ని సీఎం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకతో ఉన్న కావేరి జలాల వివాదం, కేరళతో ఉన్న చెత్త డం పింగ్ వివాదం వంటి రాష్ట్ర సమస్యలను సీఎం విస్మరించారని దుయ్యబట్టారు.

# మరో 25 ఏండ్ల దాకా డీలిమిటేషన్ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. జనాభా ఆధారిత డీలిమిటేషన్ వల్ల సమాఖ్య వాదానికి ముప్పు వాటి ల్లుతుందని పేర్కొన్నారు. సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిలిగిపోతామని పేర్కొన్నారు. పార్ల మెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గిపోతే కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం పోరా టం చేయాల్సి వస్తుందన్నారు. మన సమ్మతితో సం బంధం లేకుండానే చట్టాలు రూ పొందే అవకాశం ఉందనీ.. దీంతో దక్షిణాది ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాము డీలిమిటేషన్‌కు వ్యతిరేకం కాదని, న్యాయబద్ధమైన డీలిమిటేషన్‌ను డిమాండ్ చేస్తున్న ట్టు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచి పోతుందని అభిప్రాయపడ్డారు.

### మనం ఎప్పటికీ అనుమతించొద్దు

ఎలాంటి చర్చలు జరపకుండానే డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని కేరళ సీఎం పినరయి విజయన్ ఆరోపించారు. ఒక వేళ ఇదే జరిగితే అది మనకు డేంజర్ బెల్ లాంటిదేనని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గితే.. దేశ సంపదలో మన వాటా కూడా తగ్గుతుందనీ అందువల్ల దీన్ని ఎప్పటికీ అనుమతించకూడదన్నారు.

### హిందీ మాట్లాడే రాష్ట్రాలకే ప్రయోజనం

కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్న డీలిమిటేషన్ వల్ల హిందీ మాట్లాడే రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుతుందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఆరోపించారు. తా ము పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతున్న రాష్ట్రాల్లో సీట్లను తగ్గించాలని బీజేపీ భావిస్తోందని విమర్శించారు. తమకు అనుకూ లంగా ఉన్న రాష్ట్రాల్లో సీట్ల వాటాను పెంచడమే బీజేపీ ఎజెండా అని ఆరోపించారు.

**ఏటీఎం యంత్రాల్లా దక్షిణాది రాష్ట్రాలు:** దక్షిణాది రాష్ట్రాలను ఉత్తరాదికి ఏటీఎం యంత్రాలుగా పరిగణిస్తున్నారని, అయినప్పటికీ ఇక్కడి రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం ముప్పులో ఉందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అభిప్రాయపడ్డారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న డీలిమిటేషన్ రాజ్యాంగ హామీలకు విరుద్ధమని పేర్కొన్నారు. జనాభా ఆధారిత డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ దాడిగా ఆయన అభివర్ణిం చారు. జనాభా పెరుగుదలను నియంత్రించి, దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించే దక్షిణాది రాష్ట్రాలను ఇది శిక్షించడమేనన్నారు. ఏటా కేంద్రానికి కర్ణాటక నుంచి 4లక్షల కోట్లు వెళ్తున్నా.. కేంద్రం నుంచి చాలా తక్కువ నిధులు రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయన్నారు.

**జనాభా ప్రామాణికంగా ఉండొద్దు:** పార్లమెంటులో ప్రాతినిధ్యానికి జనాభా ను ప్రామాణికంగా తీసుకోవడం అన్యాయమని నవీన్ పట్నాయక్ అభిప్రాయపడ్డారు. వర్చువల్‌గా హాజరైన ఆయన.. జనాభాను విజయవంతంగా నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించరాదన్నారు. జనాభాను నియంత్రించకపోతే దేశంలో జనాభా విస్ఫోటం జరిగి, అభివృద్ధి దెబ్బతినేదన్నారు.

**ఇది క్లిష్టమైన క్షణం:** కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత డీలిమిటేషన్ వల్ల కొన్ని రాష్ట్రాలు పార్లమెంటులో తమ హక్కులను, వాణిని కోల్పోతాయని తమిళనాడు డిప్యూటీ సీఎం ఉధయనిధి స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని క్లిష్టమైన క్షణంగా అభివర్ణించారు. కుటుంబ నియంత్రణ విధానాలను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం శిక్ష విధించాలని చూస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణల ద్వారా డీలిమిటేషన్‌ను రెండుసార్లు వాయిదా వేసినట్టు గుర్తు చేశారు. ఈ గడువు 2026 నాటి కి ముగుస్తుండడంవున మరోసారి గడువు పొడగిస్తుందా లేదా అనేదానిపై స్పష్టత కరువైందని అసహనం వ్యక్తం చేశారు.

### తీర్మానంలోని ముఖ్యాంశాలు

- గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన 42,84, 87 రాజ్యాంగ సవరణల ఉద్దే శం జనాభా నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలను ప్రోత్సహించడం. జనాభా స్థిరీకర ణ లక్ష్యం ఇంకా నెరవేరనందున 1971 జ నాభా లెక్కల ఆధారంగా మరో 25 ఏళ్లపాటు డీలిమిటేషన్‌ను నిలిపివేయాలి.
- ప్రజాస్వామ్య స్వభావాన్ని మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే డీలిమిటేషన్ పారదర్శకంగా ఉండాలి. అన్ని రాష్ట్రాల రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర వాటాదారులతో సంప్రదింపులు జరగాలి. జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని స మర్థవంతంగా అమలు చేసి, జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించకూడ దు. ఇందుకోసం కేంద్రం అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయాలి.
- పైన పేర్కొన్న సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం డీలిమిటేషన్ కసరత్తు చేస్తే, ఆ ప్రయత్నాలను ఎదుర్కోవడానికి, జేఏసీ లో భాగస్వామ్యంగా ఉన్న రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులతో కూడిన కోర్ కమిటీ పార్లమెంటరీ వ్యూహాలను సమన్వయం చేస్తుంది.
- ఎంపీల కోర్ కమిటీ ఈ పార్లమెంట్ సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీకి ఉమ్మడి మెమోరాండాన్ని సమర్పిస్తుంది.
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఈ అంశంపై తమ తమ రాష్ట్రాల్లోని అసెంబ్లీల్లో తీర్మానం కోసం ఒత్తిడి చేసి, తమ వైఖరిని కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా తెలియజేస్తాయి.
- డీలిమిటేషన్ చరిత్ర, దాని పరిణామాల గురించి పౌరులకు అవగాహన కల్పించ డం కోసం జేఏసీ పెద్ద ఎత్తున ప్రచారా న్ని నిర్వహిస్తుంది.

# ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. తాము ఆర్టీసీ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చే ప్రయత్నం చేసినా, గవర్నర్ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉండటం వల్ల చేయలేకపోయామన్నారు. ఆర్టీసీలో చనిపోయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టామని.. వారిని మూడేళ్లుగా వెట్టి చాకిరీ చేయిస్తున్నారన్నారు. ఆధునికీకరణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టి, వారికి డిపోలు వారికి అప్పగిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. 'మహాలక్ష్మికింద ప్రతినెలా ఎంత చెల్లించాలి. ఇప్పటివరకు ఎంత చె ల్లించారు. ఎంత బకాయి ఉందో స్పష్టంగా చెప్పం డి. నెక్లెస్ రోడ్డులో కార్మికులకు చెక్కులు పం పిణీ చేశారు. ఇప్పటి రకు అది మంజూరు కాలేదు. కార్మికులకు న్యాయం చేయండి. నిబంధనల మేరకు ఆర్టీసీ కార్మికులు 8 గంటలే పనిచేయాల్సి ఉంటే వారితో 16 గం టలు పనిచేయిస్తున్నారు. విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకే కొత్త బస్సుల సంఖ్య పెంచాలి. నగరంలో కాలుష్య కారకమైన వాహనాలు బాగా పెరిగాయి. కాలుష్యాన్ని త గ్గించేందుకు వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రులు లేకుండా సభ నడపడమెందుకు? అసెంబ్లీ సాయంత్రం సెషన్స్‌లో సభ్యు లు మాట్లాడుతుంటే కనీసం సమాధానం చెప్పేందుకు కూడా మంత్రులు అందుబాటులో లేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అసెంబ్లీలో పేర్కొన్నారు. మంత్రులతో పా టు కార్యదర్శులు, అధికారులు కూడా అందుబాటులో లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. ఈ మేరకు ఆయన పా యింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. ఇలాగైతే స భ నడపటం దేనికని ప్రశ్నించారు.

### గుట్టలకు రైతుబంధు ఇస్తే రికవరీ చేయండి!

బీఆర్ఎస్ హయాంలో గుట్టలు, పుట్టలకు రైతుబంధు ఇచ్చారంటూ తమపై కాం గ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని, అలాంటివి ఏమైనా ఉంటే రికవరీ చేయండని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని సూచించారు. రాష్ట్రంలో ఉన్న కోటి రెండు లక్షల ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. 'గత బడ్జెట్లో రైతు భరోసాకు రూ. 930 కోట్లు పెట్టారు.. ఈ ఏడాది బడ్జెట్లో రూ.600 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్లో ఏకంగా రైతు భరోసాకు రూ.330 కోట్లు కో త పెట్టారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఇచ్చేది.. రూ.12 వేలు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల్లో 10 గుంటల వారసత్వ భూమి కూడా ఉంది. అంటే వారికి ఇచ్చేది రూ.3 వేలేనా? అనేది క్లారిటీ ఇవ్వాలి' అని కోరారు.

### బకాయిలు రాక కాలేజీలు ఆగమైతున్నయ్

రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కాలేజీలు ఆగమయ్యే పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రీయింబర్స్‌మెంట్ బకాయిల చర్చపై హరీశ్ మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదనడం సత్యదూరమని, పెద్ద నోట్ల రద్దు, కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పటికీ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రూ.20వేల కోట్ల మేర బకాయిలు చెల్లించినట్లు తెలిపారు. 2014-15లో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలను తమకు అప్పగించిందని, వాటిని బీఆర్ఎస్ చెల్లించిందని గుర్తు చేశారు. మంత్రి సీతక్క రూ.800 కోట్ల బకాయిలు చెల్లించామని చెప్పారని, కానీ ఆ నిధులు కేంద్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ కాంపొనెంట్ కింద వచ్చినవేనన్నారు.



# బలహీనపడిన ద్రోణి

## రేపు, ఎల్లుండి మోస్తరు వర్షాలు
## ఎల్లో అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్, మార్చి 22:** ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కర్ణాటక మీదుగా ఏర్పడిన ఉపరితల ద్రోణి శనివారం బలహీనపడినట్టు హైదరా వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజులు పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు తగ్గనున్నట్టు వెల్లడించింది. ఈక్రమంలో వర్షసూచన ఉన్న నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని ఉందని, దీంతో ఈ ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు ఐఎండీ చెప్పింది. మెదక్‌లో శనివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 59.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ పేర్కొంది. ఆ తర్వాత జగిత్యాల, కరీంనగర్‌లో 57 మిల్లీమీటర్లు, రాజన్న సిరిసిల్లలో 54 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు వెల్లడించింది.

# గుండ్రాంపల్లిలో బర్డ్‌ఫ్లూ కలకలం

నల్లగొండ, మార్చి 22 (విజయక్రాంతి): నల్లగొండ జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపిం ది. చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారులోని వీఎస్కే ఫౌల్ట్రీఫాంలోని కోళ్లకు (ఏవి యన్ ఇన్‌ఫ్లూఎంజాహెచ్5ఎన్1) వైరస్ సోకినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు. ఈ నెల 17 నుంచి తన కోళ్లఫారంలో నిత్యం 500 నుంచి వెయ్యి కోళ్లవరకు మృత్యువాత పడుతున్నాయని కోళ్లఫారం యజమాని వంగోటి బాలకృష్ణారెడ్డి మండల పశు వైద్యాధికారులకు సమా చారం అందించాడు. పశువైద్యాధికారులు వచ్చి మృత్యువాతపడిన కోళ్లను పరిశీలించి వాటిలో ఐదు కోళ్లను పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని వెటర్నరీ బయాలాజికల్ రీ సెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు పంపారు. అక్కడ వాటిని పరీక్షించిన వైద్య నిపుణులు బర్‌డఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారించినట్లు నల్లగొండ పశుసంవర్ధక శాఖ జేడీ రమేశ్ తెలిపారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం, శనివారం అధికారులు 52 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలుగా ఏర్పడి కోళ్లఫారంలోని 2 లక్షల కోళ్లను సమీపంలో గుంతతీసి పూడ్చిపెట్టారు. కోళ్లఫారం పరిసరాల్లోని కిలోమీటరు వరకు రెడ్‌జోన్‌గా ప్రకటించారు. బాయిలర్ కోళ్లతోపాటుగా నాటు కోళ్లను సైతం చంపివేస్తున్నట్లు పేర్కొన్నారు. కోళ్లఫారాలను నిర్వహిస్తున్న రైతులు ఎప్పటికప్పుడు షెడ్లు, వచ్చిపోయే వాహనాలను శానిటైజేషన్ చేసుకోవాలని సూచించారు.




# తెలంగాణ సంపదపై గుంటనక్కల్లా కన్నేశారు

ప్రధాన శత్రువు కాం అని సాయుధ పోరాటం నుంచి తెలంగాణ ఏర్పడే వరకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు నెహ్రూ, ఇందిరాగాంధి మోసాలే చేశారన్నారు. ఇక్కడికి చంద్రబాబు రావాలని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నారానున్న పరిస్థితులు ఏమిటో ప్రజానీకానికి అర్థం కాజలని సూచించారు. తెలంగాణను ఆగం చేయాడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని, వారిని పసిగట్టి వారి కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఎని మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తే ఏకాన కూడా పని కాలేదన్నారు. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ నాయకులను పార్లమెం ట్‌కు పంపిస్తే కొట్లాడి మన హక్కులను కాపాడుకుందుమని కేసీఆర్ వివరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, పుట్ట మధు, వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# మినీ ఇండస్ట్రియల్ పార్కులు

## ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు
## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
## మహిళలకు అకాడమీ కూడా..: శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 22:** తెలంగాణ రైజింగ్‌లో మహిళలకు ప్రాధాన్య మిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రతి నియో జకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఆ పార్కుల్లో మహిళా పారిశ్రామికవేత్తలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామన్నారు. మొదటి విడత కింద 20 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. 119 నియోజక వర్గాల్లో మినీ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామిక ట్రైనింగ్ అకాడమీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు శ్రీధర్‌బాబు ప్రకటించారు. రాష్ట్రంలో తమ సర్కారు వచ్చేదాక ఎంఎస్ఎంఈ పాలసీలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. చిన్న పరిశ్రమలు పెద్ద ఇండస్ట్రీలుగా ఎదిగేందుకు సహకరిస్తామన్నారు. శనివారం అసెంబ్లీలో పారిశ్రామిక రంగంలో మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, తోట లక్ష్మీకాంతారావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడం అనేది చాలా కష్టమని, కానీ తాము అది సాధిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేసారు. తమకు పక్క రాష్ట్రాలు పోటీకాదన్నారు. అన్ని నియోజకవర్గాలు భాగస్వామ్యం అయినప్పుడే ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధన అనేది సాధ్యమవుతుందని మంత్రి వివరించారు. పెట్టబడులు పెట్టేందుకు వచ్చే పరిశ్రమలను అడ్డుకోవద్దని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేసారు. చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు సంబంధిత మా ర్కెట్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక అధి కారిని నియమిస్తామన్నారు. సింగల్ మదర్లకు స్వయం సహాయ సంఘాల ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో మహిళా పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. కో టిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముందుకుపోతుందన్నారు.

# కరాటే ఉచిత శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించిన డిసిపి బాలస్వామి ఐపీఎస్



హైదరాబాద్: మార్చ్ 22బీ( వాయిస్ టూడే): నిరుద్యోగ యువతకు ఉచితంగా కరాటే టీచర్ ట్రైనింగ్ కోర్సును అందించేందుకు జి.వి.ఆర్ కరాటే అకాడమీ చేపట్టిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అంబర్ పేట ఈస్ట్ జోన్ డీసీపీ బి. బాలస్వామి,అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ జె. నర్సయ్య జీ.వి.ఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి , డీ.సి.పి. కార్యాలయంలో పోస్టర్ ను అవిష్కరించారు.

ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి ఐపీఎస్, మాట్లాడుతూ, కరాటే కేవలం ఓ మార్షల్ ఆర్ట్ మాత్రమే కాకుండా, యువతలో క్రమశిక్షణ, ధైర్యసాహసం, నైతిక విలువలు పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. మహిళల రక్షణ, యువత అభివృద్ధి, స్వీయరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవడానికి కరాటే ముఖ్యమైన సాధనమని ఆయన చెప్పారు, ఈ కోర్సు ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ఆయన తెలిపారు. జివిఆర్. కరాటే అకాడమీ ఉచితంగా ఈ శిక్షణ అందిస్తుండటం అభినందనీయమని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. అడిషనల్ డి.సి.పి జె. నర్సయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువత కరాటేలో శిక్షణ పొందడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగతాయాన్ని ఆయన చెప్పారు. యువత సరైన మార్గంలో ప్రయాణించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కోర్సు ఏడాది పాటు కొనసాగనుండగా, ఇందులో కరాటే శిక్షణతో పాటు ప్రాక్టికల్ ఫీల్డ్ ట్రైనింగ్, సమర్థమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, నైతికత, క్రమశిక్షణ అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల భరోసా వంటి అంశాలు ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు. ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ (పాస్/ఫెయిల్) విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనే ఆసక్తిగలవా వారు , క్రీడా నేపథ్యం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. 19 నుంచి 24 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్. సోమేశ్వర రావు, రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య ,రాష్ట్ర డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. బాలరాజు, జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి అకాడమీ సీనియర్ బ్లాక్ బెల్ట్ సుభాష్ మరియు అమృత రెడ్డి పాల్గొన్నారు.



## విలువైన ప్రతి నీటిబొట్టును ఆదా చేసి రేపటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### శ్రీ ఎస్ పి ఆర్ ట్రస్ట్ ఫౌండర్ అంటే చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే): ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని గురువారం గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లో ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు స్థానికులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నీటిని పొదుపు చేయకపోవడంతో పెరిగిన జనాభా కు సరిపడ నీరు అందక ఇప్పటికే జనం అల్లాడుతున్నారని తెలిపా. భవిష్యత్తులో నీటి ఎద్దడి రావద్దు అంటే ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి వెళ్లే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో జగద్గిరిగుట్ట, సూరారం, గండి మైసమ్మ, నిజాంపేట్ ప్రాంతాలలో 1200 ఫీట్ల మేరా బోర్ వేసిన నీటి జాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు నీరు కావాలంటే కేవలం రెండు అడుగులు తవ్వి నీటిని ఉపయోగించుకునేదని, మానవుని నిర్లక్ష్యంతో నేడు అదే నీరు పాతాళానికి పడిపోయిందని పేర్కన్నారు.




## అక్రమ అరెస్టులను ఖండించండి

### - సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏ టి యు సి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో నేడు ఉదయాన్నే జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని నేడు ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తే నాయకత్వాన్ని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదని కావున కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, అక్రమ అరెస్టులతో ప్రజల కోరికలను తీర్చలేరని, కావున వెంటనే ప్రజల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా రెస్ట్ అయినటువంటి సిపిఐ ఏఐటీయూసీ నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు. అరెస్ట్ అయిన వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్కరాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్, స్థానిక నాయకులు ప్రభాకర్, జంబు, సాగర్, గిరి, సామిల్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నాగవల్లమ్మ, శ్రీ పోచమ్మ దేవాలయం భూమి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజులరామారం లెనిన్ నగర్ గడ్డ లో శ్రీశ్రీశ్రీ నాగవల్లమ్మ. శ్రీ పోచమ్మ దేవాలయం భూమి పూజ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ స్థానిక నాయకులు కుమార్ రంగారావు నిరంజన్ నాగరాజు మురళి అనిల్ యాకయ్య ఎల్ ఎస్ గిరి తదితరులు పాల్గొన్నారు.



## కాలభైరవ షాడోష (16)వ మహా హావాన మహొత్సవం ఘనం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): ఉప్పల్ బగాయతులోని కాళీ సమేత కాలభైరవ మందిరం ,, "వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే! జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ" 22వ తారీకు అష్టమి 23వ తారీకు నవమి 24 వ తారీకు దశమి 25వ తారీకు ఏకాదశి తో కూడినటువంటి శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామి మందిరంలో కోట బాలకృష్ణ ఉషారాణి దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజ జరుగుతున్నాయి,

22 న శనివారం ఉదయం సుమారు 11గంటలకు బియ్యంతో అభిషేకము హారతి చంద్రుని కలలు 16 సోడసి యోగిని మాతలకు (16) మందికి పూజ 12గంటలకు యోగినీ సమేత కాలభైరవ మంత్ర హవనము 1 గంటలకు మహా నివేదన తర్వాత అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు జరిగాయి. అశేష భక్తజనం శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామివారి వారి పూజలో పాల్గొని కాళీ సమేత భైరవ కృపను పొందారు, అనంతరము ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు భక్తులకు అక్షరాలు చేసి తీర్థ ప్రసాదాలను తో పాటు దీవెనలను అందించారు, ఈ కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానము కమిటీ సభ్యులు కంచ మీది శివ్వయ్య, కమ్మ లక్ష్మణ్, శామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రాకేష్ రెడ్డి, రెడ్డిగారు సంజీవరెడ్డి, ఏలూరి నరసింహారెడ్డి కటికం రాజశేఖర్, కాలభైరవుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రభుత్వ స్థలం కాదు మాదే స్థలం.

జూబ్లీహిల్స్, (వాయిస్ టుడే): గత ముప్పై సంవత్సరాల నుండి వినాయక నగర్ ఉంటున్నామని తెలిపిన సంజీవ.. ఆర్థిక ఇబ్బంది వలన 60 గాజల ప్లాట్ ను అమ్మడం జరిగింది... కొనుగులు చేసి నిర్మాణం చేస్తున్నప్పటికి కావాలని కొందరు కట్టకుండా ఇబ్బంది పెట్టడం జరుగుతుందన్నారు.. పేపర్లలో తప్పులు వార్తలు రాస్తున్నారు. రోడ్డు స్థలంలో కాదు.. మా భూమిలోనే నిర్మాణం చేస్తునమన్నారు.. కాంగ్రెస్ కార్పొరేటర్ అనుచరుడు ఎవరు లేరు.. కొనగులు చేసే అతనే నిర్మాణం చేస్తున్నారు.. జూబ్లీహిల్స్ పరిధి రహమత్ నగర్ డివిజన్లో ని ఎస్పీఆర్ హిల్స్ వినాయక నగర్లో నిర్మిస్తున్నారని కబ్జా స్థలం కాదని మీడియా సమావేశంలో తెలిపారు.. మాపై తప్పులు ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.. 60 గజాల స్థలంలో గతంలో 30 సంవత్సరాల నుండి మేమే ఉంటున్నాము వాటర్ ట్యాంక్ అనేదే లేదు.. ఎమ్మార్వో అధికారులకు మరియు ఆర్డీవో కు పత్రాలు కూడా చూపియడం జరిగింది.. దయచేసి మాకు అడ్డుపడకండి... డీ ఫామ్ పట్టా.నల్ల బిల్లు. కరెంట్ బిల్లు..టాక్స్ పత్రాలు అన్ని ఉన్నాయి.. మా స్థలం లో తప్పులు ప్రచారాలు చేయకండి.. అని మీడియా ద్వారా తెలిప్యారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి నుండి (సీఎంర్ఫ్) ని మంజూరి చేయించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలన్ హన్మంత్ రెడ్డి . బాచుపల్లి , కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్ల లోని చెందిన వాసులు వెంకటేష్ గౌడ్ , ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు,ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ కు రూ. 60,000/- మరియు రుషి రాజ్ కి రూ. 39,000/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్య ఆఫీషల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే మహిళాదినోత్సవ వేడుక

### ముఖ్య అతిథిగా రావాలని మాజీ డిప్యూటీ మేయర్ ఆహ్వాన పత్రిక

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే): నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 23-03-2025 ఆదివారం రోజు నిజాంపేట్ లో సప్తపది గార్డెన్స్ లో ఆర్య వైశ్య ఆఫీషల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్న మహిళాదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించిన బాచుపల్లి వైశ్య సంఘం,మరియు ఐవిఎఫ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్,మేడ్చల్ జిల్లా వైశ్య మహిళా విభాగం ప్రెసిడెంట్ కవిత ,సభ్యులు సౌమ్య, మౌనిక, సురేష్, వినయ్, ఇతర ముఖ్య తదితరులు పాల్గొన్నారు.



## కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకై 10 కోట్ల నిధులు మంజూరు చెయ్యాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్,సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతున్న సందర్భంలో కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు మరియు శాంతినగర్ కాలనీ వయ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టేర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు మరియు నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్ మరియు సిసి రోడ్లు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు.. అతిత్వరగా మంత్రిగారు స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతన్న భారోసా

కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30 డివిజన్ పరిధిలోని మారుతీ ఎలైట్ కాలనీలో సీసీ రోడ్ మరియు నీటి కెనాల్ లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు ఈరోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కాలనీ సభ్యులు నరేష్, మురళి, తేజ, మధు, మురళి, కొండయ్య, మధు, శివ కుమార్, వెంకీ , జైయేంద్ర, జ్ఞానేశ్వర్, మహార్మిషర్ పాల్గొన్నారు.





## జోనల్ కమిషనర్‌నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ, పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా,అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైనేజీ పనులను కోరినట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఓబిసి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలి

### రాజకీయ పార్టీలకు ఓబీసీ లాయర్స్ జేఏసీ విజ్ఞప్తి

బషీర్ బాగ్ : మార్చ్ 22 ( వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన ఓబిసి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలని అన్ని రాజకీయ పార్టీలకు ఓబీసీ లాయర్స్ జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ తల కొక్కుల రాజు, లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, కన్వీనర్ కోల జనార్ధన్ లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసన సభలో ఆమోదించడాన్ని స్వాగతిస్తూ తమ సంపూర్ణ మద్దతుని ప్రకటిస్తున్నామన్నారు. శాసనసభలో బిల్లుని ఏకగ్రీవంగా అమోదించేందుకు సహకరించిన అన్ని రాజకీయ పక్షాలకు అభినందనలు తెలిపారు. విద్యా, ఉద్యోగ రాజకీయ రంగంలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లు ఆధారంగా అన్ని లోయర్ కోర్టు నుంచి హైకోర్టు వరకు ఉన్న ఏజీపీ, జిపి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియమకాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఇది రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం కాబట్టి ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ చట్టాన్ని త్రికరణశుద్ధితో పార్లమెంట్ లో అమలు చేసి రాష్ట్రపతి ఆమోదం పొందేవిదంగా కృషి చేయాలన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసిఈచట్టానికి ఉన్న అవరోధాలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఓబిసి లాయర్ జెఏసి మిగతా ఓబీసీ సంఘాలతో కలిసి ఐక్య కార్యాచరణతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై ఈనెల 31న అన్ని సంఘాలతో ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. అన్ని న్యాయవాద సంఘాలు, నాయకులందరూ ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం దేవరాజు గౌడ్ పూస మల్లేశం, టి.రాహుల్ వంశీకృష్ణ, కొండూరి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మస్జీద్ ఏ బిలాల్ లో ఇఫ్తార్ ఏ దావత్..

### ఇఫ్తార్‌లో పాల్గొన్న శ్రీశైలం యాదవ్ మరియు కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 22 మార్చ్ వాయిస్ టుడే: రహేమాత్ నగర్... ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో రహమత్ నగర్ డివిజన్ లో ఉన్న మజీద్ ఈ బిలాల్ సభ్యులు నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి మరియు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని... రంజాన్ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామ రస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముఖ్యతిగా పాల్గున్న వనం శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సయ్యద్ అజీజ్ హుస్సేన్ మహమ్మద్ ఇమ్రాన్. సోను. సర్వర్ షాయేబ్ అబ్రార్ ఇతరులు పాల్గున్నారు. మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..




## పటాన్‌చెరు ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన 'కాట'

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, పటాన్‌చెరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, ఉపవాస దీక్షలు విరమించారు.

# ప్రాథమిక అంశాలపై పట్టు - ప్రగతికి మెట్టు

### నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో స్పష్టీకరించిన శిక్షకుడు భరత్ భూసల్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : ఏదైనా కొత్త అంశాలను నేర్చుకునేటప్పుడు, దాని ప్రాథమిక అంశాలపై పట్టు సాధిస్తే, అది దానిపై లోతైన అవగాహనను పెంచి ప్రగతికి బాటలు వేస్తుందని గీతంలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థి, జైశ్రీరామ్.ఐవోలో టెక్ లీడ్ భరత్ భూసల్ అభిప్రాయపడ్డారు. గీతం, హైదరాబాదులోని శిక్షణ, సామర్థ్య అభివృద్ధి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'ఇంజనీరింగ్ గందగోళం ఆరంభం: స్టార్టప్ లు, బృందాలను నడిపించడం, అమలు చేయడం' అనే అంశంపై శనివారం ఆయన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేపాల్ కు చెందిన భరత్, తన పరిశ్రమ అనుభవం, అభ్యాస ప్రయాణం నుంచి విలువైన విషయాలను తోటి ఔత్సాహిక విద్యార్థులతో పంచుకున్నారు. సాంకేతికత, స్టార్టప్ ల సంక్లిష్టతలను అధిగమించడంపై కొత్త దృక్పథాన్ని అందించారు.

నిరంతరం మారుతున్న సాంకేతిక రంగంలో రాణించాలంటే, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, నిరంతర సాధన, సవాళ్లను ఎదుర్కొంటూ స్థిరంగా ఉండడం యొక్క ప్రాముఖ్యతను భరత్ నొక్కి చెప్పారు. అధునాతన సాంకేతికతలను సమర్థంగా నేర్చుకోవాల్సిన ఆవశ్యతకు వివరిస్తూ, పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా మనమూ మారాలని స్పష్టీకరించారు. నిరంతరం ప్రగతిశీలంగా యోచించే మనస్తత్వాన్ని అలవరచుకోవాలని తోటి విద్యార్థులను ప్రోత్సహించారు.

రెండు రోజులలో, నాలుగు గంటల పాటు సాగిన ఈ శిక్షణలో, సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ లైఫ్ సైకిల్ (ఎస్ డీఎల్ సీ), గిట్-గిట్ హబ్, నిరంతర ఇంటిగ్రేషన్ (సీఐ), నిరంతర విస్తరణ (సీడీ) వంటి కీలకమైన పరిశ్రమ అంశాలను భరత్ వివరించారు. ఏడబ్ల్యూఎస్ వినియోగం, ఈసీ2 క్లౌడ్ సేవలను మెరుగుపరచడం, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సామర్థ్యాన్ని అన్వేషించడం వంటి అధునాతన భావలను విద్యార్థులకు పరిచయం చేశారు. అలాగే ఓ స్టార్టప్ ను ఎలా ప్రారంభించాలో ఆచరణాత్మకంగా వివరించారు. వ్యూహాత్మక అమలుతో సాంకేతిక నైపుణ్యాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను భరత్ వివరించారు.

జీవితంలో అత్యుత్తమంగా రాణించాలంటే, తరగతిలో చెప్పే బోధనకే పరిమితం కాకూడదని, మన ఆసక్తికి తగ్గ అంశాన్ని ఎంచుకుని, స్థిరంగా, అంకితభావంతో సాధన చేస్తే విజయాన్ని అందుకోగలమని భరత్ పేర్కొన్నారు. సహచర విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. తమ సహ విద్యార్థి అనుభవాలను తెలుసుకోవడానికి ఇతర ఔత్సాహిక విద్యార్థులు ఉత్సుకతను ప్రదర్శించారు. ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన వారికి వర్చువల్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానానికి తగ్గట్టు తమ విద్యార్థులను సన్నద్ధం చేయడంలో గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం చాటి చెప్పిందనడంలో అతిశయోక్తి లేదు.



## మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందుకు ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పఠాన్ చెరు పట్టణ పరిధిలో మైనార్టీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు, ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి .మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.. అనంతరం ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వచ్చే పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఉపవాస దీక్ష చేస్తుంటారనీ, కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందును నిర్వహిస్తారని అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం ఆదిత్య రెడ్డి స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఇఫ్తార్ విందు లోపాల్గొన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు, ముఖ్య నేతలకు, మైనారిటీ సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ మాజీ సర్పంచ్ జయమ్మ,సంజీవ, ఇస్నాపూర్ మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, పోచారం మాజీ సర్పంచ్ జగన్,అభిబ్ జానీ, మైనారిటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్, అమీన్పూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, బీరంగూడ ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, జిన్నారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రపంచ సుందరి పోటీలు రద్దు చేయాలి ఐద్వా డిమాండ్.....

సికింద్రాబాద్ మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పెట్టుబడిదారుల మార్కెట్ ప్రయోజనాల కోసమే ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) విమర్శించింది. ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బాగ్ లింగంపల్లి లోని (ఐద్వా) రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి మాట్లాడారు. ప్రపంచ సుందరి పోటీలను మే 7న ప్రారంభించి మే 31న, గ్రాండ్ ఫినాలే తో ముగించనున్నట్లు, విభిన్నమైన కళావారసత్వం ఉన్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని, అంతర్జాతీయ వేడుకలకు హైదరాబాద్ వేదిక అవుతున్నందుకు ఆనందంగా ఉన్నదని పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి (ఐఏఎస్) అధికారి స్మిత సబర్వాల్ మాట్లాడటం విచారకరం అని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం, మహిళలపై హింస పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన పాలకులు అంతర్జాతీయ వేడుకలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాస్మో టిక్స్ వస్తువులను అమ్ముకోవటం కోసం తప్ప మరొకటి కాదని, మహిళలు అనేక రంగాలలో విద్యా, వైద్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు పోతూ విజయాలు సాధిస్తుంటే మహిళల వ్యక్తిత్వం, గౌరవం, స్త్రీల యొక్క ఔన్నత్యాన్ని పెంచే విధంగా విధి విధానాలు రూపొందించాలని కోరారు. కానీ మహిళ యొక్క గౌరవాన్ని తగ్గించే విధంగా ఇప్పటి సినిమాలలో అశ్లీలంగా చూపిస్తూ స్త్రీలను అంగడి సరుకుగా,వ్యాపార వస్తువుగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో ప్రపంచ సుందరి పోటీలను రద్దు చెయ్యకపోతే ఐద్వా ఆధ్వర్యంలో వివిధ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.ఎన్. ఆశలత, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాల కోసం ప్రతిపక్షాలు కేంద్రంపై బురద చల్లుతున్నాయి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సికింద్రాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): స్వార్థ రాజకీయాల కోసం కేంద్రం మీద ప్రతిపక్షాలు బురద చల్లుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం సాయంత్రం ముషీరాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. దక్షిణ భారతదేశానికి ఎక్కడ అన్యాయం జరగదని అన్ని ప్రాంతాలకు అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. దక్షిణ భారత అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎవరు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. అన్ని ప్రాంతాలకు బిజెపి సమన్యాయం చేస్తుందని తెలిపారు. డీలిమిటేషన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోక ముందే లేనిపోని హడావిడి చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. స్టాలిన్ కు దురద పుడితే రేవంత్ కేటీఆర్ వెళ్లి గోకుతూ డిలిమిటేషన్ పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల హక్కులు కాలరాసే లా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాయలు జరుగుతున్నాయి....

**జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే న్యాయం.....**

**సుప్రీంకోర్టు న్యాయవాది క్రిషన్ కన్నా యజ్ఞపాల్.....**



సికింద్రాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పేదల హక్కులు కాలరాసే లా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం జరుగుతున్నాయని సమాజ్ వాదీ పార్టీ న్యాయదుల ఫోరమ్ జాతీయ అధ్యక్షుడు, సుప్రీం కోర్టు న్యాయవాది క్రిషన్ కన్నా యజ్ఞ పాల్ విమర్శించారు. ఉత్తర భారతీయ సమాజ్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో రవికుమార్ అధ్యక్షతన శనివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. దళితులు, బలహీన వర్గాల ప్రజలు ఏకమై కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగడం తోపాటు దేశం అభివృద్ధి చెందుతోందని, దేశంలో ఎన్ని రకాల భాషలున్నా మనమంతా ఒక్కటే అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర భారతీయ సమాజ్ సేవా సంఘ్ అధ్యక్షుడు రవికుమార్ బఘేల్, ప్రముఖ న్యాయవాది వంశీకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య, మల్లేశ్రవు, మున్నాయాదవ్, కమ్లేష్, ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలి: రాజు నేత

సికింద్రాబాద్, మార్చ్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రాజు నేత కోరారు. శనివారం రోజు బీసీ భవన్ లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రీయింబర్సుమెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేప్పుడు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎంతగానో అవమానకరంగా ఉంటుందన్నారు. ఈ సంవత్సరంలోనే కళాశాలలకు బకాయిలు పూర్తిగా చెల్లించి, వచ్చే సంవత్సరం నుండి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయించడం వల్ల ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.



# కనీస వేతనాల జి.ఓ.లను వెంటనే విడుదల చేయాలి

## కార్మిక సంఘాల డిమాండ్...




సికింద్రాబాద్, మార్చ్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): కార్మికుల కనీస వేతనాల జి.ఓ.లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనీ ఏఐటిసి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించాయి.

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు అంజద్ అలీ, ఐఎఫ్టియు రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడుతూ... కనీస వేతనాలు సవరించి 13 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు అవుతుందని, 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం డి.ఎ. లింకప్ అయిన జి.ఓ.లను ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి వేతనాలు సవరించి జి.ఓ.ను విడుదల చేయాలి కానీ 13 నుండి 18 సంవత్సరాల కాలంలో జి.ఓ.లు సవరించక పోవటం వలన కార్మికులు నామమాత్రపు వేతనాలు పొందుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల బోర్డును నియమించకుంటే కార్మికులు కోర్టుకు వెళ్ళి బోర్డును ఏర్పాటు చేయించుకోవటం జరిగిందన్నారు. బోర్డు కాలపరిమితి ముగిసిన వెంటనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 2వ బోర్డును ఏర్పాటు చేయించుకోవటం జరిగిందన్నారు. ఈ రెండు బోర్డులలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించటం జరిగిందని, రెండు బోర్డుల కాలపరిధిలో అన్ని కార్మిక సంఘాలు శాస్త్రీయ పద్ధతిలో 1948 కనీస వేతనాల చట్ట పరిధిలో కనీస వేతనాలు ఏలా ఉండాలనే అంశాలను చర్చించి 2017లో లేబర్ కమీషనర్ కి నివేదించటం జరిగిందన్నారు. లేబర్ కమీషనర్ 2019లో బోర్డు సలహాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి పంపించారన్నారు. స్పందించిన ప్రభుత్వం 2021 జూన్ 25 నుండి 30వ తేదీ వరకు 1) సెక్యూరిటీ సర్వీసెస్ జి.ఓ.నెం.21, 22, 23, 24, 25, నెంబర్లు గల 5 జి.ఓ.లను విడుదల చేసిందని, ఈ జి.ఓ.లను గజిట్‌లో ప్రింట్ చేసి అమలు చేయాల్సిన గత ప్రభుత్వం ఈ జి.ఓ.లను అమలు చేయలేదన్నారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ హెూదాలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి జి.ఓ.లను వెంటనే గజిట్‌లో ప్రింట్ చేసి అమలు చేయాలని ఉత్తరం వ్రాశారని చేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందువల్ల ఈ జి.ఓ.లను వెంటనే గజిట్‌లో ప్రింట్ చేసి అమల్లోకి తేవాలని కోరుచున్నామన్నారు. వెంటనే జి.ఓ.లు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేబర్ డిపార్ట్‌మెంట్ ముందు ఉన్న 12 జి.ఓ.లను ప్రభుత్వానికి నివేదించాలనీ, పూర్తిచేసి ఉన్నటువంటి 56 జి.ఓ.లను సవరించి విడుదల చేయాలని కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టగానే మళ్ళీ కొత్త ప్లిమినరీ నోటిఫికేషన్లు విడుదల చేయటం సమర్ధనీయం కాదని, ఒకసారి నోటిఫికేషన్ జారీచేసిన అదే అంశంపై మరోకసారి నోటిఫికేషన్ జారీ చేయటం కుదరదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయించటం సరియైన అంశం కాదని,రెండవసారి జారీ చేసిన నోటిఫికేషన్లను వెంటనే రద్దు చేసి గతంలో వేసిన 2 బోర్డుల రికమెండేషన్ల ఆధారంగా జి.ఓ.లను విడుదల చేయాలని, గతంలో విడుదల చేసిన 5 జి.ఓ.లను గజిట్‌లో ప్రింట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2 కొత్త షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్‌లను నిర్ధారించి షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్‌లో కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత బోర్డు 4 సార్లు సమావేశం అయినప్పటికీ సరియైన చర్చలు జరగటం లేదని, ఏ అంశం కూడా ఒక కొలిక్కి రాలేదని, అన్ని అంశాలు పరిష్కరించే దిశలో బోర్డు ముందుకు సాగాలని, 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్‌లలో జి.ఓ.లను వెంటనే విడుదల చేసి అమల్లోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఎఐయుటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.బాబురావు, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, మాజీ చైర్మెన్ నారాయణ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కనీస వేతన సలహా మండలి మాజీ సభ్యులు మల్లిఖార్జున్, ఎఐటియుసి నగర ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి హాసీనాబేగం, కార్యదర్శి జె.లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ యం.లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.



# ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు అసాంఘిక శక్తులు కాదు

## అత్యంత ప్రజాస్వామిక వాదులు

సికింద్రాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు అసాంఘిక శక్తులు కాదని, అత్యంత ప్రజాస్వామిక వాదులనీ ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు అన్నారు. శనివారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ, నియంతృత్వ సర్కులర్ ను వాపస్ తీసుకోవాలనీ కోరుతూ గత కొన్ని రోజులుగా వర్సిటీ లో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర సమాజం, మేధావులు స్పందించి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి పోరాటాలకు మద్దతు తెలుపుతున్నారు. ఈ వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు మాత్రం కనీసం స్పందించడం లేదని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన భావప్రకటన హక్కును కాలరాసే విధంగా వ్యహరిస్తున్న వర్సిటీ తీరును, రాష్ట్ర ప్రభుత్వ తీరును పరిణిసలోకి తీసుకోకుండా శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్నా విద్యార్థులను, వారి ఉద్యమాలను అసాంఘిక శక్తులు అంటూ పోలీసు యంత్రాంగం సంబోధించడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి లాంటి ఉస్మానియా యూనివర్సిటీని కాపాడుకోవడానికి మాత్రమే విద్యార్థులు ఉద్యమ బాట పట్టారని దీనిలో ఏటువంటి రాజకీయ ఉద్దేశ్యాలు లేవని స్పష్టం చేశారు. నియంతృత్వ సర్కులర్ ను వాపస్ తీసుకుంటే తక్షణమే సర్కులర్ వ్యతిరేక ఉద్యమం నిలిపివేస్తామని తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు గౌరవించి నియంతృత్వ సర్కులర్ ను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల పోరాటాలకు మద్దతు తెలుపుతున్న మేధావులకు, జర్నలిస్టులకు, ప్రతిపక్ష, రాజకీయ పార్టీలకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సోమవారం వరకు ఓయు సర్కులర్ ను రద్దు చేయకపోతే విద్యార్థుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, దానిలో భాగంగా మార్చి 29 న ఆర్ట్స్ కాలేజ్ వేదికగా మహా నిరసన దీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, గత కొన్ని నెలలుగా ఓయు అధికారులు ఇచ్చిన విజ్ఞప్తులను తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి. డి.ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. నాగేశ్వర రావు, ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, డి.బి.ఎస్. ఏ రాష్ట్ర కార్యదర్శి జంగిలి దర్శన్, బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర కార్యదర్శి జి. డి.అనిల్, టి.ఎస్. పి. జాక్ రాష్ట్ర నేత వలిగొండ నరసింహ, ఏ.ఎం.ఎస్. ఏ ఓయు అధ్యక్షులు నామ సైదులు,జార్జిరెడ్డి పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్,తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్, ఎస్.ఎస్.యూ అధ్యక్షులు జె. వి.ఎస్. చేరాలి వంశీ , ఓయు అధ్యక్షులు స్వాతి, ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, గ్రేటర్ హైద్రాబాద్ జిల్లా నాయకు కోటేశ్వర్, ధనుష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి హెూండా ఎలక్ట్రిక్ బైక్....

**క్యూసీ 1 పేర రెండు స్పీడ్ మోడ్‌లతో బైకు...**

**ఎక్స్ షోరూం ధర రూ.90వేలు...**

**ఫార్చ్యూన్ హెూండా షోరూమ్‌లో బైక్ డెలివరీ ప్రారంభం...**




సికింద్రాబాద్?, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏండ్ల తరబడిగా ద్విచక్రవాహనాల దారులకు నమ్మకమైన బ్రాండ్ గా పేరుగాంచిన ప్రసిద్ధమైన హెూండా కంపెనీ నుంచి అధునాతన ఫీచర్స్? తో మొదటిసారిగా ఎలక్ట్రిక్? ? బైక్? మార్కెట్ లోకి వచ్చింది. బెంగళూర్?, పుణే,ఢిల్లీ, చండీఘర్? లో ఇప్పటికే లాంచ్? అయిన కొత్త ఎలక్ట్రిక్? బైక్? శనివారం సికింద్రాబాద్ ఫార్చ్యూన్? హెూండా షోరూమ్? లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కొత్తగా లాంచ్? అయిన ఎలక్ట్రిక్? బైక్? లను 20 మంది కస్టమర్లకు డెలివరీ చేశారు. అనంతరం ఫార్చ్యూన్? హెూండా షోరూమ్? డైరెక్టర్లు నీరవ్? మోదీ, ఆశీష్? మోదీ, సీఎఫ్?వో రవి ప్రకాశ్?, జనరల్ మేనేజర్? సైమన్? లు మీడియా సమావేశంలో కొత్త ఎలక్ట్రిక్? బైక్? గురించి విశేషాలను వివరించారు. క్యూసీ 1 పేర మార్కెట్ లోకి వచ్చిన హెూండా ఎలక్ట్రిక్? బైక్? కేవలం 1.5 యూనిట్? విద్యుత్? ఖర్చుతో ఒకసారి ఛార్జింగ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించవచ్చన్నారు. దీని బ్యాటరీ 1.5 కేడబ్ల్యూహెచ్? కెపాసిటీ ఉంటుందని, మోటర్? 1.8 కిలోవాట్స్? ఉంటుందన్నారు. ఈ ఎలక్ట్రిక్? బైక్? లో రెండు స్పీడ్? మోడ్స్? ఉంటాయని, ఇకాన్? మోడ్? లో 30 కి.మీ స్పీడ్? తో వెళ్ళవచ్చుని, అదే స్టాండర్డ్? మోడ్? స్విచ్ఛ్ వేస్తే 50 కి.మీ వేగంతో బైక్? నడపవచ్చాన్నారు. ప్రస్తుతం ఐదు కలర్స్? లో బైక్? లు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయని, బైక్? కొనుగోలు చేసిన మొదటి ఏడాదిలో మూడు ఉచిత సర్వీసింగ్ లు చేస్తామన్నారు. వారంటీ మూడు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల వరకు వర్తిస్తుందన్నారు. అదే రూ.9900 చెల్లించి కేర్? ప్లస్? ప్లాన్? తీసుకుంటే మూడు ఉచిత సర్వీస్? లతో పాటు అదనంగా 8 ఉచిత సర్వీసింగ్? లు వస్తాయని వారంటీ కూడ ఐదేండ్లు లేదా 70 వేల కిలోమీటర్ల వరకు పెరుగుతుందన్నారు. ఎలక్ట్రిక్? బైక్? ల బుకింగ్స్? ఇప్పటికే ప్రారంభమయ్యాయని, కస్టమర్లు బైక్ బుకింగ్? కోసం షో రూమ్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెూండా బైక్? వినియోగదారులు, ఫార్చ్యూన్? హెూండా షోరూమ్? టెక్నిషియన్స్?, మార్కెటింగ్? ఆఫీసర్లు, ఆయా ఫైనాన్స్?, ఇన్సూరెన్స్? సంస్థల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహ్మద్ గూడ నాలాను పరిశీలించిన కార్పొరేటర్



సికింద్రాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి నాలా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది ఏమైనా జరిగిందా అని తీసుకోవడానికి మహ్మద్ గూడ లోని నాలాను, చాలా పరిసర ప్రాంతాన్ని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అధికారులతో కలిసి పరిశీలించారు. పరిసర ప్రాంత ప్రజల్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆమె నాలాలలో ఎలాంటి చెత్త చెదారం వేయొద్దని విజ్ఞప్తి చేశారు. చెత్త వేయడం ద్వారా నాలాలలో కురుకపోయి వర్షాలు కురుస్తున్నప్పుడు మురుగు నీరు వెళ్ళక పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లకు రివర్స్ వస్తున్నాయని ప్రజలే ఇబ్బంది పడతారని తెలిపారు. చెత్త రోడ్డుపైన, నాలాలలో కాకుండా ఇంటికి వచ్చే చెత్త బండ్లకు ఇవ్వాలని పిలుపునిచ్చారు. బయట చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి, ఏ ఈ కౌశిక్,బి అర్ ఎస్ నాయకులు జాకీర్,కుమార్ పాల్గొన్నారు.



## సర్క్యూలర్ను వెనక్కు తీసుకోవాలి: ఏబీవీపీ

సికింద్రాబాద్,మార్చి22 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు భావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా ఓయూ అధికారులు తీసుకొచ్చిన సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్చేశారు. ఈ మేరకు ఆర్ట్స్ కళాశాల వద్ద ఏబీవీపీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ 2025 మార్చ్ 13 వ తేదీని ఉస్మానియా యూనివర్సిటీ లో బ్లాక్ డే గా ప్రకటిస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు దృహన్, శివశంకర్ లు మాట్లాడుతూ యూనివర్సిటీ వైస్ చాన్సర్ జారీ చేసిన సర్క్యులర్ కు వ్యతిరేకంగా యూనివర్సిటీ లోని 8 కళాశాలలు, 22 హాస్టళ్ల తిరిగి ఏబీవీపీ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేస్తూ సంతకాలు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా 4731 విద్యార్థినీ, విద్యార్థులు 96 మంది ప్రొఫెసర్ లు, 287 నాన్-టీచింగ్ స్టాఫ్ సంతకాలను సేకరించామన్నారు. వీరందరూ ప్రత్యక్షంగా ఈ సర్క్యులర్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థినీ విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఇలా అందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ వీ.సీ. కుమార్ ఒంటెద్దు పోకడలతో ప్రభుత్వ కుట్రలో భాగంగా ఈ యూనివర్సిటీని నిర్వీర్య పరుస్తున్నారని అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు ఓయూ అధికారులు ఇచ్చిన సర్క్యులర్ కు వత్తాసు పలుకుతూ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించి ఓయూలో అసాంఘిక శక్తులు ఆందోళనలు చేయిస్తున్నాయంటూ చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి ఓయూ లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు స్పందించి సర్క్యులర్ ను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో విసి బిల్డింగ్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు రాష్ట్ర కార్యసమితి సభ్యులు కమల్ సురేష్ హరిప్రసాద్ , విద్యార్థి నాయకులు కోటి,రాహుల్,చిరంజీవి,నితీష్,శ్రీకర్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు షాక్‌తో చికిత్స పొందుతున్న కీర్తనను పరామర్శించిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లిబీ మార్చ్ 22(వాయిస్ టుడే): గత మూడు రోజుల క్రితం జనసేన నాయకుడు బండారి వెంకటేష్ కుమార్తె కీర్తన కరెంటు షాక్ గురై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వెంకటేష్ నివాసానికి వెళ్లి కీర్తనను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చినట్లు తెలిపారు. కీర్తనను పరామర్శించిన వారిలో జనసేన నాయకులు కలికినీడి ప్రసాద్, నాగేశ్వరరావు (నాగు ) పులగం సుబ్బు తదితరులు ఉన్నారు.



హైదరాబాద్ 22 మార్చ్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి. ఎమ్..అరవింద్ కుమార్ ( టిల్లు ) గారి జన్మదినం సందర్భంగా. రహమత్ నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మరియు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ. ప్రధాన కార్యదర్శి.బి.భవాని శంకర్ వారికీ కలిసి. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ నాయకులు పాల్గున్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 23 మార్చి 2025



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డితో పాల్గొన్న కందాడి సుదర్శన్ రెడ్డి

కుత్బుల్లాపూర్ : మార్చ్ 22(వాయిస్ టుడే) నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60 వేలు సీఎం సహాయనిధి నుండి మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్ల కు చెందిన పలువురు వెంకటేష్ గౌడ్, ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారద, గోపాల రావు, ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ కు రూ. 60 మరియు రుషి రాజ్ కు రూ. 39 వేలు మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేత

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చ్ 22(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న జి.రామారావు తండ్రి లక్ష్మయ్య. (51) గత కొంతకాలంగా లివర్ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేరాడు. వారి కుమారుడు మిథిల్ కూకట్ పల్లి లోని కాంగ్రెస్ సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వారికి రూ. 1,50,000 రూపాయల మంజూరు అయ్యింది. ఈ మేరకు ఎల్‌ఓసీ పత్రాలను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మరియు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా రామారావు భార్య అంజమ్మ మరియు వారి కుమారుడు మిథిల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి విలువను గుర్తించి, నీటిని రక్షించడంలో భాగస్వాములమవుదాం

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి....



సికింద్రాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): దైనందిన జీవితాల్లో నీటి విలువను గుర్తించి, నీటిని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని డిప్యూటీ మేయర్ మొతే శ్రీలత శోభన్ రెడ్డి కోరారు. శనివారం రోజు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హైదరాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భవిష్యత్తులో నీటి సమస్యలను ఎదుర్కొనడంలో అందరికి బాధ్యత ఉంటుందని నీటి సద్వినియోగం చేయాలని, వృథా కాకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సూచించారు. నగరంలోని నీటి రీసైక్లింగ్ పథకాలు, వర్షపు నీటి నిల్వలు, నీటి పొదుపు చర్యల గురించి వివరించారు. ఇప్పటికే అమలు చేస్తున్న ప్రాజెక్టులు, వాటి ప్రాధాన్యత ప్రజల భాగస్వామ్యంతో అవి మరింత విజయవంతం అవుతాయని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా నగర ప్రజలకి డిప్యూటీ మేయర్ కొన్ని సందేశాలిచ్చారు. ఇంట్లో, కార్యాలయాల్లో నీటిని వృథా చేయకుండా ఉపయోగించుకోవాలి. వర్షపు నీటిని భద్రపరచేందుకు చెరువులు, కుంటలు, మరియు రేన్ వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులను ప్రోత్సహించాలి. నీటి పారుదల పద్ధతుల్లో ఆధునిక విధానాలను అనుసరించి నీటి వినియోగం తగ్గించుకోవాలి. ప్రభుత్వం చేపట్టిన పథకాల కోసం సహకరించాల్సిందిగా, భవిష్యత్తు తరాల కోసం నీటి రక్షణ బాధ్యతగా భావించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భారత దేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది: ఆవుల అశోక్



ఖమ్మం, మార్చి 22 ( వాయిస్ టుడే)బీ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి డి యస్ యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్ అన్నారు. పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలో పులిపాటిప్రసాద్ కాలేజీ నందు పి డి యస్ యూ పి. వై యల్ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి పృథ్వీ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి పి డి ఎస్ యూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, పి ఓ బ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ పీడీ ఎస్ యూ, పి వై యల్ జిల్లా ల ప్రధాన కార్యదర్శులు వంగూరి వెంకటేష్, తేలు రాకేష్ లుమాట్లాడుతూ.. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు రవీందర్, పి డి యస్ యూ డివిజన్. నాయకులు. సందీప్,వెంకటేష్, మాల్సూర్,అఖిల,స్పందన, శైలజ తదితరులు పాల్గొన్నారు.




## మలబార్ గ్రూప్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు......

సికింద్రాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): మలబార్ గ్రూప్ సంస్థ ఉదార స్వభావంతో ముందుకు వచ్చి పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిస్తూ ఉన్నత విద్య అభ్యసించడానికి బాసటగా నిలుస్తు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయం అని వివేకానంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆర్ లావణ్య అన్నారు. మలబార్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను 83 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మలబార్ స్కాలర్షిప్ కాలేజీ కోఆర్డినేటర్ అనుపమ, మలబార్ గ్రప్ నిర్వాహకుడు సయ్యద్ ముజీబ్, మేనేజర్ బి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ల కేంద్రాన్ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో,శనివారం రోజు భువనగిరి పట్టణం లోని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష ల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ

### - ప్రజా సంఘాల సమావేశంలో బాగం




ఖమ్మం , మార్చి 22 ( వాయిస్ టుడే): సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల మండల, జిల్లా మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు, పట్టణ, నగర కార్యదర్శుల సంయుక్త సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలన్నారు. ఏప్రిల్ చివరి నాటికి అన్ని ప్రజా సంఘాల మహాసభలను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది సిపిఐ -శత వసంత ఉత్సవాలు జరుగుతున్నాయని శత వసంత ఉత్సవ జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలోనే జరగనున్నందున పార్టీ మహాసభలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పాలకులు గ్రామీణ ప్రాంత సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని హేమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. యువజన విద్యార్థులు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 26న జరిగే శత వసంత ఉత్సవ ముగింపు సభకు జిల్లా నుంచి రెండు వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలను తయారు చేయాలని ఈలోపు జిల్లా వ్యాప్తంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పింఛను మంజూరు చేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



ఖమ్మం మార్చి 22 ( వాయిస్ టుడే): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినటువంటి రేవంత్ రెడ్డి సర్కారు సుమారు 15 నెలలు అయినప్పటికీ ఎన్నికల సమయంలో అర్హులందరికీ పెన్షన్ పెంచి ఇస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కనీసం అర్హులైన వారికి కూడా ఈరోజు వరకు పెన్షన్ మంజూరు చేయకపోవడం చాలా విచారకరం ఆని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది

ఈరోజు ఖమ్మం నగరంలోని 8వ డివిజన్ టేకుల పల్లిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ములకలపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గత సర్వేలో వచ్చినటువంటి రిపోర్టును ఆధారంగా తీసుకొని పింఛన్ అర్హులైనటువంటి పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని మార్చి 27వ తారీఖున ఖమ్మం మున్సిపాలిటీ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జరుగు ధర్నా ను అర్హులైనటువంటి పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాని జయప్రదం చేయాలని వారు కోరినారు

గత పాలకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే వారిని ఇంటికి పంపించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే తాను కూడా పాత పాలకులు అనుసరిస్తున్న విధానాలు మాత్రమే అనుసరిస్తున్నారని ఇప్పటికైనా 420 హామీలను అమలు చేసే విధంగా రాష్ట్ర సర్కారు చర్యలు చేపట్టాలని అదేవిధంగా అర్హులైనటువంటి వారందరు కూడా రేషన్ కార్డులు మంజూరు చేయాలని పెన్షన్ సత్వరమే మంజూరు చేసి వృద్ధుల కళ్ళల్లో వెలుగు నింపి విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని లేనియెడలో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరినీ ఐక్యం చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన బలమైన ఉద్యమాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది కావున ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి అర్హులైన పెన్షన్ దారులందరికి పెన్షన్ సౌకర్యం కల్పించి ప్రతి నెల ఒకటవ తారీఖున పింఛన్ డబ్బులు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ టౌన్ కార్యదర్శి జె లెనిన్ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణి టి యు సి ఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కె శ్రీనివాస్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి భరత్ ధరణ్ కృష్ణ మరియు పార్టీ టౌన్ నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ చితీరల నాగయ్య ఐతనబోయిన వెంకన్న చిలకల నరసింహారావు రాచబంటి రవి తదితరులు పాల్గొన్నారు

# అకాలవర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది



**తక్షణమే పంట నష్టంపై అంచనా వేసి నివేదిక ఇవ్వండి**

**రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందించండి**

**రాజకీయాలు మాని రైతులను ఆదుకోండి**

**అది దొంగల ముఠా సమావేశం.**

**స్టాలిన్ సర్కార్ రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది**

**లిక్కర్ దొంగలు చంబల్ లోయ ముఠా లెక్క ఒక్కటయ్యారు**

**డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలే అన్యాయం జరిగిందని ఎట్లా అంటారు?**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అందుకే రెండు పార్టీలు కలిశాయి**

**6 గ్యారంటీలపై దారి మళ్లించడానికి కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్**

**అవినీతి స్కాంల నుండి బయటపడేందుకే బీఆర్ఎస్ కాంగ్రెస్ తో కలిసిపోయింది**

**ఆ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం తథ్యం**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ రూరల్, మార్చి 22 (వాయిస్ టుడే): కరీంనగర్ రూరల్ మండలం చామన్ పల్లిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన పంటలను యుద్ధ ప్రాతిపదికన అంచనా వేసి రాజకీయాలకు అతీతంగా నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని కోరారు. చెన్నయ్ లో జరిగిన దక్షిణ భారత ప్రాంతీయ పార్టీల సమావేశం గూర్చి మాట్లాడుతూ డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని వ్యాఖ్యానించారు.ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే.స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది. ప్రజలు స్టాలిన్ ప్రభుత్వంతో విసిగిపోయారు. తెలంగాణలోనూ అవినీతి పాలన,6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుంటున్నారని చెప్పారు.గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేననే విషయం మరోసారి రుజువైందన్నారు.ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్నాయన్నారు.అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు.గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు.ఈ విషయంలో కాంగ్రెస్,బీఆర్ఎస్,డీఎంకే, ఆప్ పార్టీల తీరు ఆలు లేదు చూలు లేదు అల్లుడి పేరు సోమలింగం అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు.డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయము తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు.ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు.తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్ట బోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు.నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను.జాతీయ నాయకత్వం, మోదీ నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీడియా,సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమొద్దు.రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే.ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని అని పేర్కొన్నారు.తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు.8 ఎంపీ,8 ఎమ్మెల్యే,3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు.కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు.మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు.ఏమైంది? జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడు.మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనగామ తరలి వెళ్లిన సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా నేతలు



కరీంనగర్, మార్చి 22 (వాయిస్ టుడే): జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలబెట్టిన నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లారు. జనగామ జిల్లాలో జరిగిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పది లక్షల ఎక్స్గ్రేషియా వెంటనే అమలు చేసి,గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా విడుదల చేసి,తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే మొత్తాన్ని , గాయపడ్డ వారికి రూ. 15000 ,అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయల కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామన్నారు.



## దశాబ్ద కాలం పార్టీకి సేవలందించిన వారికే పదవులు

### కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షులుమల్యాల సుజిత్ కుమార్

తిమ్మాపూర్, మార్చి 22 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లో దశాబ్ద కాలం పాటు నుండి కష్టపడుతున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మానకొండూర్ శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ విశిష్ట సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల అధ్యక్ష స్థానం మార్పు సాధారణ విషయమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు.గన్నేరువరం మండలంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మీడియాలో జిల్లా అధ్యక్ష స్థానంపై వస్తున్న వార్తలపై మాట్లాడారు.ఎలాంటి అపోహలు లేకుండా గ్రామ మండల స్థాయి కార్యకర్తలకు తగిన గుర్తింపు తొందరలో లభిస్తుందని, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పదేళ్ల విశిష్ట సేవలు అందించిన వారిని క్యాటగిరి ఏ లో,అసెంబ్లీ ఎన్నికలముందు పార్టీలో చేరి అధికారంలోకి రావడానికి తోడ్పాటునిచ్చిన వారిని క్యాటగిరి బి లో, అధికారం వచ్చిన తరువాత పార్టీలో చేరిన వారిని కేటగిరి సిలో చేర్చడం జరుగుతుందని పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు వాటికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుందని కాబట్టి కార్యకర్తలు అధైర్యపడొద్దని అన్నారు.వలసలు పార్టీలో ఉంటాయని కానీ జిల్లా అధ్యక్ష పదవిపై వలస వాదులు ఆశలు పెట్టుకోవద్దని సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన సభ్యులు పరిస్థితులని చక్కబెట్టే పనిలో ఉన్నారని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అలాగే పార్టీలో జోడు పదవులు ఉండొద్దనే తీర్మానానికి అనుగుణంగానే నియామకాలు జరుగుతాయని సుజిత్ కుమార్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి,గన్నేరువరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం.. ప్రాణాలు కాపాడుదాం

### రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





కరీంనగర్, మార్చి 22 (వాయిస్ టుడే): ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని,రక్తదానం మహెూన్నత కార్యక్రమమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను కరీంనగర్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువతను ఉద్దేశించి మాట్లాడారు.దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి,ప్రజల పట్ల గౌరవం, పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని,ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు. కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని,చెడు నాగరికతకు చెడు అలవాట్లకు,బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో, ఆలోచనలతో ముందుకు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందుకు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు.ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తలసేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అందుకే రక్తదానంతో వారికి ప్రాణ బిక్ష పెట్టండన్నారు.దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెళ్లి, మన కుటుంబాలు రక్షించుకొని,ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి,ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు,మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు గొల్ల తిరుపతి పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

### మార్చి 23 నుండి 30 వరకు సభలను జయప్రదం చేయండి

ఖమ్మం, మార్చి 22 ( వాయిస్ టుడే): ఈరోజు పిడిఎస్యు, పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలోని పిడిఎస్యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సభ సందర్భంగా మార్చి 23 నుండి 30 వరకు వర్ధంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని కేయూ పీజీ కళాశాలలో ఆవరణలో గోడ పోస్టులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా . పి డి ఎస్ యు నాయకులు. సపావత్ గాంధీ పాల్గొని మాట్లాడుతూ. కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు 23నుండి 30 వరకు నిర్వహించడం జరిగింది ఈ సభలను జయప్రదం చేయాలని వారు అన్నారు భగత్ సింగ్ అనే పేరు గుర్తొస్తేనే దేశ ప్రజలందరూ హృదయాలు చైతన్యంతో ఉత్తేజమవుతాయి ప్రజల భావాలు కలిగిన విద్యార్థులు యువతి యువకులు భగత్ సింగ్ గురించి మాట్లాడుకుంటేనే తెలియకుండా పిడికిళ్లు బిగుసుకుంటాయి ఊరుకోయేలా ఉయ్యాలోగా అమరవీరుల గుర్తొచ్చి మన రక్తం ఉరకలు వేస్తుంది భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభక్తి తాగునీరు మన ముందు భగత్ సింగ్ తో సహా తన ప్రాణ మిత్రులైన రాజ్ గురు సుఖ్దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం హత్యచేసి నేటికీ 94 సంవత్సరాలు పూర్తి అయిన కూడా వారి సాహసము, వారి శాస మరువలేని వారి స్ఫూర్తితో విద్యార్థి యువకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలకు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దమని విద్యార్థి యువతకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. శృతి మౌనిక మేఘన ఇష్యా భాగ్య విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఆర్ వాటర్ బాటిల్స్ను ఆవిష్కరించిన ప్రముఖులు

ఖమ్మం జిల్లా మార్చి 22 వాయిస్ టుడే : ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా మార్కెట్లోకి వస్తున్న ఎన్ఎస్ఆర్ వాటర్ బాటిల్స్ ను ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, ప్రముఖ వ్యాపారవేత్త ధనాల ప్రసాద్, ప్రముఖ విద్యావేత్త గొల్లపూడి రాంప్రసాద్ ఆవిష్కరించారు. ఖమ్మంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో ఏర్పాటుచేసిన ఎంఎస్ఆర్ ఏజెన్సీస్ కార్యాలయంలో శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ స్వచ్ఛమైన నీటిని తాగటం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఎక్కువ శాతం జబ్బులు నీటితోనే వచ్చే అవకాశం ఉందని, వాటిని అధిగమించాలంటే పరిశుభ్రమైన నీటిని సేవించడమే ఉత్తమమైన మార్గమన్నారు. ఖమ్మం నగర ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఎం.ఎస్.ఆర్ ఏజెన్సీస్ వారు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ప్రశంసించారు. తక్కువ ధరలో, రుచికరమైన, ఆరోగ్యకరమైన నీటిని అందించడం శుభపరిణామం ఉన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఎన్ ఎస్ ఆర్ వాటర్ ను ఆదరించాలని కోరారు. మొదటగా వాటర్ బాటిల్స్ కాటన్ ను ధనాల ప్రసాద్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, విద్యావేత్త గొల్లపూడి రాంప్రసాద్, కోటపాటి రుక్మారావు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటపాటి రుక్మారావు, నెల్లూరి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకుడు జిల్లా ఉపేందర్, ఉపేందర్ నాయక్, సీనియర్ రిపోర్టర్లు సయ్యద్ ఖదీర్, కూరాకుల గోపి, వెగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాన్, పొన్ను కనకరాజు, ఎంఎస్ఆర్ ఏజెన్సీస్ నిర్వాహకులు పడిశాల మధుసూదన్ రావు పాల్గొన్నారు.




## రక్త దానం చేయండి మరొకరి జీవితాన్ని రక్షిద్దాం

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు

కరీంనగర్, మార్చి 22 (వాయిస్ టుడే): కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం కార్యక్రమాన్నీ నిర్వహించారు ఇందులో భాగంగా 20 మందికి పైగా కార్యకర్తలు రక్తదానం చేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు,యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు.అతి చిన్న వయసులోనే దేశం కోసం ఉరికంబం ముద్దాడిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని తెలియజేశారు.నేటి యువత వారి జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని తెలియజేశారు. అదేవిధంగా యువత మాదకద్రవ్యాలకు అలవాటు కాకుండా ప్రభుత్వం మత్తు పదార్థాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఈరోజు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కార్యకర్తలు రక్తదానం చేశామని తెలియజేశారు. రక్తదానం అన్ని దానంలో కన్నా గొప్పదానమని అది ఒకరి ప్రాణాన్ని కాపాడుతుందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యకరమైన ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు కూడా రక్త చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్ పటేల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాంపల్లి అరవింద్ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, సహాయ కార్యదర్శి ఇసాక్,ఆకాశ్, డియైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రఘుపతి నాయకులు రాకేష్ , అక్షయ్, సందేశ్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 23 మార్చి 2025



## రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

### అకాల వర్షాలకుపంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా

కొత్తపల్లి, మార్చి 22 (వాయిస్ టుడే): రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హార్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలరాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేశారని ఎద్దేవ చేశారు. రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్కూరి బీరయ్య, బేతిసుధాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి, సంధి తిరుపతిరెడ్డి, కాశెట్టి శ్రీనివాస్, మాడుగుల మమత,శ్రీమతి రెడ్డి, చెప్యాలరాజిరెడ్డి,సిరి శెట్టి రాజేష్ పాల్గొన్నారు.

# టెస్టులనుండి సర్జరీలదాకా అంతా ఉచితం

**మెడిసిటీ యాజమాన్యం సేవలు అద్భుతం**

**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**కరీంనగర్ చామనపల్లిలో 3 రోజుల ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం**






కరీంనగర్ రూరల్, మార్చి 22 (వాయిస్ టుడే):వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరంను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల కౌంటర్లను కలియదిరిగారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు అందిస్తున్న సేవలను, మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,నగర మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చెవి, ముక్కు,గొంతు,చర్మ వ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ కూడా ఇక్కడ ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. పేదలకు మంచి చేసే కార్యక్రమం. వాళ్ల ప్రాణాలను కాపాడే కార్యక్రమం. ఎందుకంటే డబ్బున్న వాళ్లు ఎట్లాగూ పెద్ద పెద్ద ఆసుపత్రులకు పోయి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకుంటున్నారు. కానీ పేదలు అట్లా కాదు. వాళ్లకు అవగాహన తక్కువ. ఒకవేళ రోగమొచ్చినా టెస్ట్ చేయించుకోవడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటారు. మరికొందరు వ్యాధి ముదిరేదాకా నిర్లక్ష్యంగా ఉంటూ చావును కొనితెచ్చుకుంటున్నారు. ఎందుకంటే పేదలు, మధ్య తరగతి ప్రజలకు వ్యాధి నిర్ధారణే ఓ పెద్ద "పరీక్ష". ఇట్లాంటి వారి కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు. ఉచితంగా ఆయా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఒకవేళ వ్యాధులేమైనా ఉన్నాయని తేలితే చికిత్స చేయడం తేలిక. ఆపరేషన్ చేయాల్సి వస్తే వాళ్లను బస్సుల్లో మెడిసిటీ ఆసుపత్రికి తీసుకుపోయి ఉచిత భోజన, వసతి కల్పిస్తారు. ఎమ్మారై స్కాన్ సిటిస్కాన్, ఎక్స్ రే, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారు. అట్లాగే ఉచితంగా ఆపరేషన్ చేస్తారు. ఒకవేళ ఏదైనా ఇంప్లాంట్ అవసరమైతే మాత్రమే ఆసుపత్రి యాజమాన్యం దానికి అవసరమైన ఛార్జీలు వసూలు చేస్తారు. ఇంత మంచి అవకాశం కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, ముఖ్యంగా మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్ కు నా ప్రత్యేక అభినందనలు. ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నా. బాధాకరమేందంటే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోక పోవడంవల్ల రోగాలు ముదిరిపోయేదాకా బయటపడటం లేదు. తద్వారా ప్రాణాలు పోతున్నాయి. హెపటైటిస్ వ్యాధితో ప్రతిరోజు 3వేల 500 మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. క్షయ వ్యాధితో నిత్యం వేలాది మంది చనిపోతున్నారు. క్యాన్సర్ వ్యాధితో నిత్యం మృత్యువుతో పోరాడుతున్న వారు మన రాష్ట్రంలోనే లక్షల సంఖ్యలో ఉన్నారు. దీనికి కారణం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోకపోవడమే.

అట్లాగే గుండె పోటుతో చనిపోతున్న వారిలో కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజలే ఎక్కువగా ఉన్నట్లు అనేక గణాంకాలు చెబుతున్నాయి. అట్లాకాకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలునిర్వహించుకోవడంవల్ల ఆయా వ్యాధులున్నట్లు తేలితే మొదటి స్టేజీలోనే ఆ రోగాలను పూర్తిగా నయం చేయవచ్చు. ప్రాణాలను కాపాడటమే కాకుండా సాధారణ మనషులుగా మార్చేలా చికిత్స మనకు అందుబాటులో ఉంది.

కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని అమలు చేస్తోంది. 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశముంది. దేశంలోని 10 కోట్ల కుటుంబాలు అంటే దాదాపు 40 నుండి 50 కోట్ల మంది 'ఆయుష్మాన్ భారత్' కార్డు ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఏదైనా ఉందంటే అది 'ఆయుష్మాన్ భారత్' మాత్రమే. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా సేవలందిస్తోంది. అయితే ప్రైవేట్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంవల్ల 'ఆరోగ్యశ్రీ' ద్వారా సేవలందించేందుకు చాలా ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని కోరుతున్నా. తద్వారా పేదల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నా.

ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడటంతో మెడిసిటీ డాక్టర్లు చేస్తున్న క్రుషి భేష్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతోపాటు ఏమైనా వ్యాధులు ఉన్నాయని తెలిస్తే వాటికి చికిత్సకు అవసరమైన మందులు ఇవ్వడం,సర్జరీలు అవసరమైతే పేదలను ఉచితంగా బస్సుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత భోజన,వసతి సౌకర్యం కల్పించి ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ కార్డులుంటే వారికి ఆపరేషన్లు నిర్వహించి పూర్తిగా ఆరోగ్యవంతులుగా మార్చి ఇంటికి పంపుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యాన్ని,డాక్టర్లను, సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఆసుపత్రి ప్రతినిదులు,బిజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవ్

**ప్రభుత్వాలను మార్చే సత్తా రైతులకుంది**

**ఓటుబ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకుందాం**

**రైతులే ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి అధిక లాభాలు పొందేలా చేద్దాం**

**అధిక జనసాంద్రత పత్తిసాగు విధానాన్ని ప్రోత్సహిద్దాం**

**జమ్మికుంటలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**కేవీకే ఆధ్వర్యంలో ఘనంగా 'అధిక జనసాంద్రత పద్దతిలో పత్తిసాగు కిసాన్ మేళా' నిర్వహణ**




జమ్మికుంట మార్చ్ 22 (వాయిస్ టుడే): లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేసే రాజకీయ పార్టీలకు పుట్టగతులుండవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. రైతులు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ చరిత్ర లేదన్నారు. రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలను మార్చివేయగలరని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్రాలపైనా ఉందన్నారు. రైతులే ఉత్పత్తిదారులుగా మారి సంఘాలుగా ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ పీవో వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర వ్యవసాయశాఖ, జౌళిశాఖ సహాకారంతో కేవీకే ఆధ్వర్యంలో జమ్మికుంటలో శనివారం రోజు సాయంత్రం ఏర్పాటు చేసిన "అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి సాగుపై కిసాన్ మేళా" కార్యక్రమంలో బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట క్రుషి విజాన కేంద్రం రైతులకు అందిస్తున్న సేవలు భేష్. రైతులను ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవు. తెలంగాణలో 43 లక్షల76 వేల 043 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 44 వేల 675 ఎకరాల్లో సాగవుతోంది. పాత పద్దతిలో పత్తి సాగు చేయడం రైతులకు భారమైంది. అకాల వర్షాలు, గులాబీ పురుగు దాడి...పెట్టుబడి ఖర్చులు పెరిగి అప్పలపాలు వంటి అంశాలతో రైతులు పత్తి పంట వేయడానికి వెనుకాడుతున్నారు. దీనివల్ల వస్త్ర పరిశ్రమ దెబ్బతినే ప్రమాదముంది. పాత పద్దతితో ఎకరాకు 5,555 నుండి 7,400 వరకు పత్తి మొక్కల సాగు చేయగలుగుతున్నాం. అట్లాగే పంట కాల వ్యవధి 180 రోజులు.. రెండో పంటకు అవకాశం కూడా లేదు. మిషన్ల ద్వారా పత్తిని తీసే అవకాశం లేదు. కూలీలతో 3 నుండి 4 సార్లు పత్తి తీయించాల్సి రావడంతో సాగు వ్యయంలో 25 శాతం కూలీలకే చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అధిక సాంద్రత పద్దతితో నూతన పత్తి విధాన సాగు చేయడంవల్ల రైతులకు ఎంతో మేలు చేస్తున్నారు. ఈ పద్దతిలో ఒక్కో ఎకరాకు 14 వేల నుండి 29 వేలకుపైగా పత్తి మొక్కలు వచ్చేలా విత్తుకోవచ్చు. ఎకరాకు 10నుండి12 క్వింటాళ్ల దిగుబడికి అవకాశం ఉంది. పత్తిని ఒకేసారి తీసుకోవచ్చు. మెషిన్ ద్వారా పత్తిని తీసే అంశంపై పరిశోధనలు కొలిక్కి వస్తోంది. కూలీల భారం ఉండదు. 150 రోజుల్లోనే పంట చేతికొస్తుంది. ప్రత్యామ్నాయంగా రెండో పంట వేసుకునే అవకాశం ఉంది. తద్వారా భూసారం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూసార కార్డులిస్తోంది.

జమ్మికుంట క్రుషి విజాన కేంద్రం(%ఖఌఖ%) గతేడాది 105 మంది రైతులతో 208 ఎకరాల్లో అధిక సాంద్రత పద్దతిలో సాగు చేయడం ద్వారా ఒక్కో రైతుకు ఎకరాకు 3,500 నుండి 4,500 రూపాయల ప్రోత్సాహాన్ని మోదీ ప్రభుత్వమే నేరుగా అందిస్తోంది. ఈ ఏడాది 260 మంది రైతులతో 508 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీరి ఖాతాల్లో 13 లక్షల రూపాయలు జమకానున్నాయి.

అట్లాగే రైతులే ఉత్పత్తిదారు సంస్థలుగా(ఎఫ్ పీవో అంటే ఫార్మర్ ప్రోడ్యూసర్ ఆర్గనైజేషన్స్)గా ఏర్పడాలన్నది మోదీ ఉద్దేశం...దేశవ్యాప్తంగా 10 వేల %ఖీూ%ల ఏర్పాటు లక్ష్యం.. 2021లోనే 6865 కోట్ల కేటాయింపు. ఒక్కో ఎఫ్‌పీవో కు 15 లక్షల వరకు సాయం... %ఖీూ%ల అర్హతను బట్టి 2 కోట్ల రూపాయల వరకు రుణ సౌకర్యం... ముల్కనూర్ పాల ఉత్పత్తిదార్ల సంఘం లెక్క పత్తి రైతులంతా కలిసి %ఖీూ%లుగా ఏర్పడాలి. 1.నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటివి రైతులకు సరఫరా చేయాలి. 2.సభ్యుల కోసం అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, సామగ్రిని అందుబాటులో ఉంచాలి 3. రైతు సభ్యులు పండించిన పంటను అమ్మడం కోసం ఒకేచోటికి చేర్చాలి. 4.వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధి చేయడం, పరీక్షించడం, క్రమబద్ధీకరించడం, గ్రేడింగ్, చేయడం, ప్రాసెసింగ్ చేయడం వంటి పనులు చేస్తూ వాటి విలువను పెంచి అధిక లాభాలు సంపాదించాలి. ఆ సంపదను రైతులకే పంపిణీ చేయాలి. తద్వారా స్థిరమైన లాభాలను అందించాలి.

అంతేతప్ప రైతులను ఓటు బ్యాంకు రాజకీయాలుగా చూడొద్దు. అట్లా చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా రైతు ప్రయోజనాలు అంతిమంగా పనిచేయాలి. అంతేతప్ప లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తే ఏ రాజకీయ పార్టీకి కూడా పుట్టగతులుండవు. ఎందుకంటే రైతులు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ చరిత్ర లేదు. రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలను కూల్చివేస్తారు. ఇది గమనించాలి.

రాష్ట్రంలో రైతులు లాభాల కోసం పంటల సాగు చేసే పరిస్థితి లేదు. అప్పుల నుండి బయట పడాలని, ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో సాగు చేస్తున్నారే తప్ప కోటీశ్వరులు కావాలనే ఆలోచన రైతులకు లేనేలేదు అని ప్రసంగించారు.




## బాల వికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

హుజురాబాద్ మార్చ్ 22 (వాయిస్ టుడే): ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా సకల జీవరాసుల మనుగడలో నీటి ప్రాముఖ్యతను మానవాళికి చాటి చెబుతూ నీటి వనరుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియపరచుటకై బాలవికాస సంస్థ ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీన గ్రామాల్లో పట్టణాల్లో అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతూ ప్రజలను భాగస్వాములుగా చేస్తూ విద్యార్థి దశ నుండే పిల్లల్లో నీటి సంరక్షణ బాధ్యత పెంచుతూ బావి భారత పౌరులు గా నీటి వనరుల సక్రమ నిర్వహణలో విద్యార్థులను చైతన్యవంతులను చేయుటకై పాఠశాలల్లో వాగ్వర్ వాటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం నీటి దినోత్సవంకి ఇతివృత్తంగా హిమ నాదాల పరిరక్షణ అనే అంశాన్ని ఎన్నుకొని హిమనాధాల పరిరక్షణలో భూమిని రక్షించుటలో పౌరుల బాధ్యతపై అవగాహన కల్పించు కొరకై తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాలోని 40 పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు జిల్లాల్లోని మూడు పాఠశాలల్లో మహారాష్ట్రలోని రెండు జిల్లాల్లోని రెండు గ్రామాల్లో కర్ణాటకలోని ఒక జిల్లాలోని ఒక గ్రామంలో గోవాలోని ఒక జిల్లాలోని ఒక పాఠశాల మొత్తంగా ఐదు రాష్ట్రాల్లోని 20 జిల్లాల్లో గల 47 పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. హుజురాబాద్ మండలం సిరసపల్లి గ్రామం లో నిర్వహించిన కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి ఎండి కాజా వి మాట్లాడుతూ బాలవికాస సంస్థ గత 30 సంవత్సరాలుగా అనేక నీటి వలన సంరక్షణ కార్యక్రమాలను చేపడుతూ నీటి ప్రాముఖ్యతపై అన్ని వర్గాల్లో అవగాహన పెంచుతుందని నీటి సంరక్షణ ధ్యేయంగా ర్యాలీలు మానవహారాలు నిర్వహిస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని భావితరాల వారి కోసం నీటిని ఆదా చేయడమే వారికి మనమిచ్చే కానుకగా గుర్తుపెట్టుకోవాలని మన ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతి నీటి బొట్టును బంధించాలని అంతేకాక వర్షపు నీటిని భూమిలోకి ఇంకెలాగా ఏర్పాటు చేస కొని భూగర్భ జలాలను పెంచి జల రక్షణ గావించాలి అందుకోసం అందరం చేయి చేయి కలిపి జల రక్షణకై ముందుకు సాగుదామని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ గంగా మరియు ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ మహిళలు కోఆర్డినేటర్స్ రజిత కళ్యాణి ఆకునూరి లింగయ్య సత్తమ్మ మహిళలు విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ అదృష్టంగా భావించాలి

## అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, మార్చి 22 (వాయిస్ టుడే): ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రజలకు సేవలందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ శిక్షణ ఇక్కడ పూర్తిచేసుకొని హైదరాబాద్ వెళ్తున్నందున జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో ర్యాంకు సాధించిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు,భాషలు కలిగిన జిల్లాకు రావడం, ఇక్కడ శిక్షణ పొందడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు.ఎక్కడ,ఏ స్థాయిలో ఉన్నా కరీంనగర్ జిల్లాను మరవద్దని కలెక్టర్ కోరారు.దిశ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసేదాకా వదలని అధికారిగా అజయ్ యాదవ్ నిలుస్తారని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విధి నిర్వహణలో భాగంగా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించారని అన్నారు. సాఫ్ట్ స్కిల్స్,టెక్నాలజీపై అపారమైన అనుభవం ఉందని తెలిపారు.జిల్లా అధికారులతో మమేకమై క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఒక సీనియర్ కలెక్టర్ నేతృత్వంలో పని చేయడం వల్ల పరిపాలనాపరమైన అనేక విషయాల పట్ల అవగాహన వచ్చిందని తెలిపారు.శిక్షణ కాలంలో కలెక్టర్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. విలువైన సమాచారం, అవగాహన కల్పించిన జిల్లా అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సహా పలువురు అధికారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పెయి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

**- యువ ఫౌండేషన్ సేవలు అభినందనీయం -డా. చీకోటి సంతోష్ కుమార్**

**- స్వచ్ఛందంగా 60 మంది యువకుల రక్తదానం**

వేములవాడ, మార్చి 22 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7 ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వేములవాడ టౌన్, రూరల్ వీర ప్రసాద్, శ్రీనివాస్, రూరల్ ఎస్సై మారుతి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమం లో 60 మంది రక్త దాతలు పాల్గొని రక్త దానం చేశారు అని ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి తెలిపారు.ఈ సందర్బంగా డా ఎం చీకోటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మంచి నడవడిక కలిగి ఉండాలి అని,ఆరోగ్యం ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని , యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా డ్రగ్స్ (గంజాయి ) కి అలవాటు పడి ఆరోగ్యం పాడుచేసుకొని బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దు అని, సమాజ సేవ లో భాగంగా యువత ముందు కు వచ్చి స్వచ్ఛందంగా రక్త దానం చేయటం అభినందనీయం అని యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొడిసెల రాజశేఖర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొంగాని శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, దూలం రామ్ కుమార్, రాకేష్, రాహుల్, గణేష్, హేమంత్, ప్రశాంత్ మరియు రక్త దాతలు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన తిమ్మాపూర్ జేఏసి సభ్యులు

### మహనీయుల ముసుగులు తొలగించేలా చూడాలని వినతి

తిమ్మాపూర్, మార్చి 22 (వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహల ముసుగులను తొలగించి, ఆవిష్కరణ చేయించేలా సహకరించాలని కోరుతూ తిమ్మాపూర్ మండల జేఏసి సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ గత13 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని జేఏసీ సభ్యులు తెలిపారు.రెండేళ్ల నుండి ప్రతీ రోజు ఆర్టిసి అధికారులు బందోబస్తు పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని బండి సంజయ్ కి తెలిపారు. వెంటనే విగ్రహల ముసుగులు తొలగించి, ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సభ్యులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుంద్ర రాజయ్యలు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వై. సునీల్ రావు, పార్టీ నాయకులు సొల్లు అజయ్,బత్తుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష

### వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



వేములవాడ, మార్చి 22 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 91మంది మందు బాబులు పట్టుబడగా వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 50 మంది మందుబాబులకు జరిమాన 41 మందికి జైలు శిక్షలు (ఇద్దరికి 7 రోజులు జైలు శిక్ష,7 గురికి మూడు రోజులు జైలు శిక్ష,5 గురికి ఐదు రోజులు జైలు శిక్ష,27 మందికి రెండు రోజుల జైలు శిక్ష మొత్తంగా 1,99,600 జరిమానా విధిస్తు వేములవాడ జె ఎఫ్ సిఎం మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి నీటి వృథాను అరికట్టాలి

### ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




తిమ్మాపూర్, మార్చి 22 (వాయిస్ టుడే): ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు.మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు,ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు.మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోఅందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృష్టా చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు,రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

### - పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

రాజన్న సిరిసిల్ల, మార్చి 22 (వాయిస్ టుడే) సిరిసిల్ల పట్టణంలోని కుసుమరాయ్య, జడ్పీహెచ్ఎస్ గీతనగర్ తో పాటు పలు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి,పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు విధులలో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సలహాలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 35 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 163 బిఎన్ఎస్ఎస్ -2023 అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ,సిబ్బంది ఉన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల, మార్చి 22 (వాయిస్ టుడే) : సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## వారాహి జువెలర్స్ ఎగ్జిబిషన్





కరీంనగర్, మార్చి 22 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో ఏర్పాటుచేసిన వారాహి జువెలర్స్ ఎగ్జిబిషన్ ను బీజేపీ నాయకులు,నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.జువెలర్స్ లో అధునాతన డిజైన్లతో రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ వారాహి జువెలర్స్ వారు కల్పించిన ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలన్నారు.



## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 22 (వాయిస్ టుడే): పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ ముఖరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల,వాణినికేతన్ పాఠశాల,మంకమ్మతోటలోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.




## "నీటి పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవజాతి మనుగడ

### డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్, కోడిమాల శ్రీనివాసరావు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 22: 32వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఏ వి వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీటి పొదుపు మరియు వనరుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వాలంటీలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవాళి మనుగడకు నీరు ఎంతో ముఖ్యమని దీన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగ్ తదితర వాటితో హిమనినాదాలు లోని మంచు కరిగి నదుల ద్వారా సముద్రాలో కలిసి సముద్రమట్టాలు పెరిగి తీర ప్రాంతాలకు ముప్పు మరియు ఎక్కువ కరడం వల్ల సరస్సులు నిండి విపత్తులు (కేదారినాథ్ వరదలు వంటివి ) సంభవిస్తాయని ఇలాగే కొనసాగితే జీవనదులు కాస్త కాలానుగుణంగా నదులుగా మారి నీటి ఎద్దడి తీవ్ర అవుతుందని కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మరియు నీటిని పొదుపు చేయాలని అన్నారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వంలో (ప్రపంచం)లో మనకు లభిస్తున్న త్రాగునీరు /ఉపయోగకరమైన నీరు మూడు శాతం మాత్రమే అందులో 2.97 హిమానినదా లలోనే నిక్షిప్తమై ఉందని ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ తదితర పర్యావరణ మార్పులతో హిమనీనాదాలు కరుగుతున్నాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని "హిమనినదాల సంరక్షణ "అనే అంశాన్ని తీసుకొని వాటిని పరిరక్షించుకోవాలి బాధ్యతపై ప్రపంచ దేశాలు కృషి చేస్తాయని "జలభద్రతతోనే మన భవిష్యత్తు సురక్షితమని "కావున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో, ప్రాంతాలలో నీటి పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కలిగించి భవిష్యత్ తరాలకు మంచినీటి అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్తలు విజయరావు, సర్వేశం, రాజు ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటీర్లు ఫయాజ్, ప్రమోద్, దేవిశ్రీప్రసాద్, వెంకటరమణ, అఖిల్, హరిణి, మన్విత, నవ్య మిన్ను, సిద్ధూ, చిరంజీవి ,సాయి హర్షిత్ ,రాజ్ కుమార్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 22 : శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా ఉరుసు కుమ్మర సంఘం కమ్యూనిటీ హాల్లో అయన జయంతి కార్యక్రమాన్ని కుమ్మర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరుసు కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవునూర్ కుమార స్వామి మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశాన్ని పాలించిన మొట్టమొదటి వాడనీ అటువంటి వీరుడు కుమ్మరి కులంలో పుట్టడం కుమ్మరి జాతీ కీ గర్వకారణమని, గొప్ప చరిత్ర కలిగిన అయన దేశాన్ని పరిపాలించిన రాజులలో ముఖ్యుడని అయన జయంతి జరుపుకోడు మనందరికీ గర్వకారణంగా సంతోషంగా ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి ప్రజాపతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవు నూరి కుమార్ స్వామి గౌరవ అధ్యక్షుడు ఆవునూరి నాగరాజు, కందికొండ కుమార్ స్వామి, ఆవునూరి చిరంజీవి, చెల్పూర్ రాజు, కుమ్మరి పెద్దలు పాల్గొన్నారు.




## మంచినీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వాయిస్ టుడే తొర్రూరు మార్చి 22: నీటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీరు సకల జీవులకు జీవనాధారమని అన్నారు. ప్రసుత్తం బెంగుళూర్‌లో నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి నీటిబొట్టును జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని సూచించారు. భూమండలం మొత్తం 80 శాతం నీటితో నిండి ఉంది కానీ దానిలో అతికొద్ది శాతం మాత్రమే తాగేందుకు అనువైనదన్నారు. చెరువులను పూడ్చి అపార్ట్మెంట్లు కడుతున్నామని , వర్షపు నీరు భూమిలోకి ఇంకెందుకు వీలులేకుండా, రోడ్లు, బిల్డింగులతో భూమిని కప్పేస్తున్నామన్నారు. వీటన్నిటి ఫలితంగా, ఎంతోమంది ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులను ఎదురుకుంటున్నారన్నారు. నేటి సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు శాంతి కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లూనావత్ అఖిల్ నాయక్, అధ్యాపకులు సుజాత, రవీందర్ రెడ్డి , సునీల్, శ్రీనివాస్, వాల్యా నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర



మిర్యాలగూడ మార్చి 22 (వాయిస్ టుడే): నార్కెట్ పల్లి అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డిఏఓ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో వై జంక్షన్ నందిపాడు చౌరస్తా రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్ ఈదులు కూడా వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేశామని ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు,గాదె పద్మ జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మంగా రెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమడాల పరుశు రాములు, పి. వరలక్ష్మి, చౌగాని సీతారాములు, అయూబ్, ఎండి అంజాద్,అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటి రెడ్డి, దయానంద, గోవర్ధనా, ఊర్మిల, మున్ని, కౌసల్య, రాంరెడ్డి, కృపాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి,కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బీబమ్మ, సూర్యం,చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్ నాయక్,సాంబ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి

వాయిస్ టుడే తొర్రూరు మార్చి 22 : తొర్రూర్ మండలంలో మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబానికి తగినంత మద్దతుగా నిలిచేందుకు తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, దుఃఖ సమయంలో ప్రజలతో ఉండటం సమాజ సేవకుల బాధ్యత అని తెలిపారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు,పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు నిధుల మంజూరీ హర్షనీయం



వాయిస్ టుడే తొర్రూరు మార్చి 22: బ్రాహ్మణ విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యకు నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నిధుల మంజూరీకై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపి మంజూరీకి కృషిచేసిన వింజమూరి సుధాకర్ ను బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ..... విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని, 2024-25లో రూ.50 కోట్లు కేటాయించగా రూ.40 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుము (ట్యూషన్ ఫీజు) పొందుతున్నారని తెలిపారు. పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆరోగ్య కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాదాయ, ధర్మాదాయ భూములను పరిరక్షించాలని కోరారు. విదేశీ విద్యా నిధులు మంజూరీకి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, బిఆర్ సుశీల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, నాయకులు అలహరి శ్యాంసుందర్, గోవర్ధనం రాము, ఓలేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పని కోరు వారందరూ పనులకు హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 22: జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు పని కోరే ప్రతి ఒక్కరు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయడానికి గాను, పని కొరకు చూసే ప్రతి కూలి హాజరుకావాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనికోరు వారందరూ 23-03-2025 నుండి 29-03-2025 వరకు వారం రోజులు వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు మరియు ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్నందున పనులు పూర్తి చేసేందుకు పెద్ద ఎత్తున కూలీలు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ప్రతి వ్యవసాయ భూమిలో ఫామ్ పౌండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## 25న గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల..మార్చి 22(వాయిస్ టుడే)షాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ షాబాద్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, జీతాలు పెంచాలని మార్చి 25 న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి షాబాద్ మండల గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి నెల ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా వేతనాలు ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ అర్జున్,ఉపాధ్యక్షులు రవి,సురేష్,చిన్న చంద్రయ్య, రాములు, సాయిలు,యాదమ్మ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై జరుగుతున్న వరస ఎన్కౌంటర్లు ఖండిస్తున్నాం: సిపిఎం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 22: కేంద్ర ప్రభుత్వం సహజ వనరుల దోపిడీ కోసమే మావోయిస్టుల పై ఎన్కౌంటర్లు జరుపుతుందని, మావోయిస్టులపై జరుగుతున్న వరస ఎన్కౌంటర్లు చేయడం ద్వారా సమాజంలో మార్పులు తీసుకురాలేరని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్ కౌంటర్లను తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు, సమాజ మార్పు కి పాటు పడాల్సిన ప్రభుత్వం, వ్యక్తులను హత్య చేయడం ద్వారా ఉద్యమాలను ఆపుతామని భ్రమిస్తున్నారని అన్నారు, ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అడవిలో ఉన్న బొగ్గు ఇనుము ఇతర సహజ వనరుల దోపిడీకి అడ్డుగా ఉన్నారని ఆదివాసీలను అడవి నుంచి తొలగించడం కోసం ఈ చర్యలకు పాల్పడుతున్నారన్నారు, ఈ ఎన్కౌంటర్లు ప్రారంభమైన తర్వాతే చత్తీస్గఢ్ అటవీ ప్రాంతంలో లక్షల చెట్లను దోపిడి దారులు నరికెశారన్నారు ,దేశవ్యాప్తంగా కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్నటువంటి అసంతృప్తిని దారి మళ్ళించడం కోసం ఈ చర్యలు చేపడుతున్నారన్నారు, అడవిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో అనేక చిత్ర హింసలకు గురిచేస్తూ బిజెపి ప్రభుత్వం దారుణమైన అకృత్యాలకు, హత్యలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు , ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసులకు భూములు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సినటువంటి ప్రభుత్వం వారిని పట్టించుకోకుండా, అడవి నుండి వారిని వెళ్లగొట్టే కుట్రలు చేస్తుందని అన్నారు, దేశవ్యాప్తంగానే బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల వాస్తవాలు వెల్లడిస్తున్న సంస్థలు ,వ్యక్తులు జర్నలిస్టులపై, రచయితలపై హత్యాకాండ కొనసాగిస్తుందని విమర్శించారు,, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల దోపిడీ తీవ్రంగా పెరిగిందని ఆ దోపిడీ శక్తులకు అండగా ఉన్న బిజెపి చూపు ఇప్పుడు అడవిలో ఉండే సహజ వనరులపై పడిందన్నారు,దోపిడీ ఉన్నంతవరకు ప్రజలకు ఇబ్బందులు బాధలు ఉన్నంతవరకు విప్లవాలు వస్తూనే ఉంటాయని వ్యక్తులను హతమార్చినంత మాత్రాన విప్లవ ఉద్యమాలను ఆపలేరని ఆయన తెలిపారు, ఇప్పటికే కార్మికులు రైతులు, విద్యార్థులు ,యువకులు దేశంలో అనేక ఉద్యమాలను నిర్వహిస్తున్నారని అన్నారు,వెంటనే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మావోయిస్టుల హత్యాకాండను నిలిపివేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.




## మోడల్ ఎంసెట్, నీట్ పరీక్ష కరపత్రాల ఆవిష్కరణ

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 22: తెలుగు నాడు విద్యార్థి సమైక్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంకా పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ఉచిత నమూనా ఎంసెట్ నీట్ పరీక్షను ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒకటి గంటల వరకు వీఆర్కే అకాడమీలో నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన కరపత్రాలను టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడమే కాకుండా, విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహనను,భయాన్ని తొలగించడం కోసం నిర్వహించడం జరుగుతుందని,పరీక్ష అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 100 మినిట్స్ 100 షార్ట్ కట్స్ అనే కార్యక్రమాన్ని గణిత అధ్యాపకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షా విధానానికి, ఎంసెట్,నీట్ పోటీ పరీక్షల విధానానికి చాలా వ్యత్యాసం ఉంటుందని మంచి ర్యాంకు సాధిస్తేనే మంచి కళాశాలలో ఇంజనీరింగ్ మెడిసిన్ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది ఈ పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులకు ప్రశ్నాపత్రం పైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు.పోటీ పరీక్షల్లో ప్రస్తుతం రాసే వారి సంఖ్య లక్షల్లో ఉందని అందుబాటులో ఉన్న సీట్లు వేలల్లో మాత్రమే ఉన్నాయని,సరియైన ప్రణాళికతో ముందుకు వెళితే విజయాన్ని సాధించవచ్చునని అన్నారు.

# సిపిఐ ఎం ఆధ్వర్యంలో పాదయాత్ర!

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు**

**తక్షణమే చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయాలి**

**ముఖ్యఅతిథిగా - సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.**




వాయిస్ టుడే న్యూస్, మర్చి 22 మేడిపల్లి : ఉప్పల్–నారాపల్లి ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తిచేయాలని చెంగిచర్ల చౌరస్తా నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు %జూ×వీ% మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై పాదయాత్ర ప్రారంభించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ, ఉప్పల్ - నారాపల్లి,మేడిపల్లి ఫ్లైఓవర్ పనులు 2018 జూలైలో ప్రారంభించారు. 2020 జూలై నాటికి పూర్తి చేయాలి. కాని ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కేవలం 40శాతం పనులే పూర్తయ్యాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తికాక ప్రజలు, వాహన దారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే పనులు పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి నిర్వహించిన పాదయాత్రను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హైదరాబాద్ – భూపాలపట్నం 163 జాతీయ రహదారి మీద హైదరాబాద్ వరంగల్ మధ్య వాహనాల రద్దీ బాగా పెరిగి ఉప్పల్ సమీపంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. దీంతో దిగువన 150 మీటర్ల సర్వీసు రోడ్డు నిర్మిస్తూ, ఘట్కేసర్ వైపు వెళ్ళే వాహనాలకు నిరాటంక ప్రయాణానికి వీలు కల్పించేలా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని 2017లో ప్రతిపాదించారు. ఉప్పల్ కూడలి నుండి నారాపల్లి (మేడిపల్లి) వరకు 6.2కి.మీ. నిడివిలో 45 మీటర్ల వెడల్పు ఉండే ఆరు లైన్ల ఫ్లైఓవర్కు డిజైన్ చేశారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 11.5 కి. మీ నిడివితో నిర్మించిన పివి నర్సింహారావు ఎక్స్ప్రెస్వే తర్వాత ఇదే పెద్ద ఫ్లైఓవర్. 2018 జూలైలో ప్రారంభించిన పనులను 2020 జూలై నాటికి పూర్తిచేయాలని అప్పట్లో నిర్ణయించారు. రూ.670 కోట్ల అంచనా వ్యయంతో దీన్ని ప్రారంభించారు. నిర్మాణ సంస్థ ఏకంగా 25 శాతం తక్కువకు టెండర్ దక్కించుకుంది. నిర్మాణ సంస్థ 43 శాతం మాత్రమే పనులు చేసి ఆపేసింది. అసంపూర్తి పనులతో ఆ మార్గంలో వాహనదారులకు ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఏడేళ్ళుగా వాహనదారులు ఆ ప్రాంతాన్ని దాటేందుకు నానా అవస్థలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరుగుచున్నాయి. దుమ్ము, గుంతల రోడ్లతో అనారోగ్యాలపాలవుతున్నారు.ఎందుకీ ఆలస్యం? కారకులెవరు? జాతీయ రహదారులు, ఎలివేటెడ్ కారిడార్స్ నిర్మాణం,వ్యయం కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత, నిర్మాణ సంస్థ తక్కువకు టెండర్ దక్కించుకుని,ఆర్థిక ఇబ్బందులతో 43 శాతం పనులే పూర్తిచేసి ఆపి సంవత్సరాలు గడుస్తున్నా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు, ఈ ప్రాజెక్టు పరిధిలోని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపికి చెందినవారే ఎందుకీ నిర్లక్ష్యం. ప్రయాణికుల అవస్థలు పట్టవా? తమ రాజకీయ లబ్దికోసం ఉండే ధ్యాస రాష్ట్ర అభివృద్ధిపై ఉండదా? తెలంగాణ నుండి 8 మంది ఎంపిలు ఉండి కూడా తెలంగాణ పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపట్ల ఎందుకు మౌనంగా ఉంటున్నారు? తమ బాధ్యత ఏమీ లేదన్నట్లు, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు హడావిడిగా చేతులు దులుపుకుంటూ అలసత్వానికి కారణం నిర్మాణ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం అని వారిపై పెనాల్టివేస్తున్నట్టుగా ప్రకటిస్తున్నారు. ఇది తమ బాధ్యతారాహిత్యాన్ని కప్పి పుచ్చుకోవడమే.

సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, స్థానిక ఎంపి ఈటెల రాజేందర్ ఈ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుంది. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై సానుభూతి తప్ప... పనులు మాత్రం చేయట్లేదని హెచ్చరించారు, బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఫ్లైఓవర్ గురించి ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు... ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు డిజి నరసింహారావు మాట్లాడుతూ.. గతంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎంపీగా 5 సంవత్సరాలు ఉన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి మరియు ప్రయాణికుల అవస్థలను రూపుమాపేందుకు ఫ్లైఓవర్ పనులు సత్వరం పూర్తయ్యేలా చూడాలని కోరుచున్నాము. 2024 ఆగస్టులో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంపి ఈటెల రాజేందర్ గారితో కలిసి ఉప్పల్ ఫ్లైఓవర్ ప్రాజెక్టు పర్యటించినపుడు 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాము, 18 నెలల్లో ప్రాజెక్టు పూర్తిచేస్తామని ప్రకటించారు. ఇప్పటికీ అతిగతీ లేదు. పనులు ప్రారంభంకాలేదు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరియు నిర్మాణ సంస్థపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టు సత్వరమే పూర్తయ్యేలా చూడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

ఈ నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉప్పల్ - నారాపల్లి (మేడిపల్లి) ఫ్లై ఓవర్ పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు... ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే,చంద్రశేఖర్, కోమటి రవి, ఎం. వినోద, ఎర్ర అశోక్, జి. శ్రీనివాసులు,రాజశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకన్న, రాథోడ్ సంతోష్, లింగస్వామి, నరేష్, సబితా, లక్ష్మణ్, సిపిఎం నాయకులు చింతల యాదయ్య, శ్రీమన్నారాయణ, మేడిపల్లి మండల కార్యదర్శి సృజన, శారద తదితరులు పాల్గొన్నారు.



## బి పెట్ గ్రామపంచాయతీ నందు ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంపీడీవో ఆఫీస్ పక్కన పరిశీలించడం జరిగింది

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 22: ఈరోజు మండల ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్ బీబీపేట్ మండలంలో బి పెట్ గ్రామపంచాయతీ నందు ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంపీడీవో ఆఫీస్ పక్కన పరిశీలించడం జరిగింది దాని తర్వాత శివరాం రెడ్డి పల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లులకు ముగ్గు వేయడం జరిగింది దాంతో యాడారంలో నర్సరీ డ్రింకింగ్ వాటర్ సానిటేషన్ పనులు పరిశీలించడం జరిగింది. మల్కాపూర్ గ్రామపంచాయతీలో సిసి రోడ్ల పనులు పరిశీలించడం జరిగింది దాని తర్వాత బిబీ పెట్ గ్రామపంచాయతీలో ఎల్ఆర్ఎస్ కింద పేమెంట్ చేపీయడం జరిగింది.

## ఏవో రామడుగు వాణి వ్యవసాయ క్షేత్రాల సందర్శన



పాలేరు, మార్చి22 (వాయిస్ టుడే): నియోజకవర్గంలోని లోక్యా తండా గ్రామంలో పలువురి రైతుల వ్యవసాయ క్షేత్రాలను శనివారం కూసుమంచి మండల వ్యవసాయ అధికారి సందర్శించారు.వరిలో కంకినల్లి ఆశించినట్లు గమనించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు...నివారణకు స్పైరోమిసిఫెన్ 1 మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని కోరారు.అదే విదంగా మానిపండు తెగలు కూడా ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ,దీని నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ అన్నారు. కాండం తొలిచే పురుగును కూడా ఉందని రైతుల సకాలంలో గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కాండం తొలిచే పురుగు నారుమడి నుండి ఈనే దశ వరకు ఎప్పుడైనా ఆశించే అవకాశం ఉంటుందనీ నారు మడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయనీ ంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయనీ చెప్పారు. ఉధృతిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలనీ వివరించారు. అదేవిధంగా వరికోతలు మొదలైన నేపథ్యంలో కోతల విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సమగ్రంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలి

**లౌకికవాద ప్రజాస్వామ్య రక్షణ కోరకు పోరాడాలి**

**మతోన్మాద రాజకీయ విధానాలను వ్యతిరేకించాలి.**

**భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 22: స్వతంత్ర సమరయోధుడు అమరజీవి కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి తర యువత ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రామ్ చరణ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ – డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్,సుకుదేవ్, రాజుగురు ల వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భగత్ సింగ్ 23 సంవత్సరాల లోనే సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాడని అన్నారు. దేశ లౌకికవాద ప్రజాస్వామ్య రక్షణ కోసం దేశ స్వతంత్రం కోసం పోరాటాలు నిర్వహించారని తెలిపారు. సోషలిస్టు రాజ్యం కోసం దేశ ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తూ నిర్బంధాలు ఎదుర్కొంటూ జైలు జీవితం గడిపారని అన్నారు. దేశ ప్రజల కోసం నేటి యువతరం కోసం భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ లు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రాణాలు అర్పించారని అన్నారు. అనంతరం ములకలపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కుర్సం నాగబాబు, కీసరి స్వాతి, సింహాద్రి, వెంకటలక్ష్మి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం పంట పొలాలకు నీటిని అందించే ఏర్పాట్లు చేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 23 హుస్నాబాద్ ప్రతినిధి : హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో రైతు కంసాని అశోక్ కు సంబంధించిన వరి పంటను బీఎస్పీ పార్టీ పక్షాన పరిశీలించడం జరిగింది. హుస్నాబాద్ మండల పరిధిలో పూర్తిస్థాయిలో భూగర్భ జలాలు అడుగంటడంతో రైతుకు సంబంధించిన బోరు ఎండిపోవడం జరిగింది. చేతికి అంది వచ్చే సమయంలో కళ్ళముందే 5 ఎకరంల వరి ఎండిపోవడం జరుగుతుంది. ఒకవైపు కేడీసీసీ బ్యాంక్ అధికారులు బ్యాంకులో గతంలో తీసుకున్నలోన్ కట్టాలని రైతు మీద ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. ఒకవైపు 5 ఎకరంల వరి కి ఒక లక్ష 50 వేల రూపాయల పెట్టుబడి పెట్టినట్లు సదరు రైతు తెలపడం జరుగుతుంది. ఇంత జరుగుతున్న రాష్ట్రవ్యాప్తంగా ఎండిపోయిన పంటలకు సంబంధించి ఎటువంటి విచారణ కమిటీలు ప్రభుత్వం వేయడం లేదు... గత 25 సంవత్సరాల నుండి సిపిఐ,టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం వల్లే ఇక్కడి రైతుల పంటలు యాసంగిలో వేసిన ప్రతిసారి 50% వరి, మొక్కజొన్న పంటలు నీళ్లు లేక ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. అదేవిధంగా రైతుల పంటలకు సంబంధించి పంటల వ్యక్తిగత భీమా ప్రీమియంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విధానాన్ని తీసుకొని రావాలి అని బిఎస్పి పార్టీ పక్షాన కోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, బిఎస్పి నాయకులు శ్రీకాంత్, మల్లం విక్రం, రైతులు కంసాని అశోక్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దు

**వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు**



వేములపల్లి మార్చి 22( వాయిస్ టుడే) పది పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రావులపెంట పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉండి పది పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కోరారు. మండల వ్యాప్తంగా 10 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో అవగాహన సదస్సు

**ప్రతి ఒక్కరూ నీటిని నిల్వ చేయాలి వృధా చేయకూడదు**

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 23 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు పాఠశాల విద్యార్థులతో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని కె. బి కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే శనివారం ర్యాలీ నిర్వహించారు అనంతరం బాలవికాస ప్రతినిధి పిల్లి జ్యోతి మాట్లాడుతూ మానవ ప్రతి అవసరానికి నీరు ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుందని అన్నారు. చెట్లు, మొక్కలు పెరగాలన్న పంటలకు పరిశ్రమలకు నీరు ఎంతో అవసరం.అందుకోసం నదులు, సరస్సులు, సముద్రాలు వంటి నీటి వనరులు కేంద్రాలుగా ఉంటాయి. మనతోపాటు భవిష్యత్తు తరాలకు కూడా నీరు అవసరం కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి నీటి చుక్కను వృధాగా పోకుండా నిత్యం మనం వాడుకునే నీటిని కూడా ఇంకుడు గుంతలోకి మళ్లించి భూగర్భ నీటి నిల్వలు పెంచాలని సూచించారు. భూగర్భ జలాలను పెంచుతూ భవిష్యత్తులో నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు నిర్మల, శ్రీమతి, లీడర్ రమాదేవి,సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనతి కాలంలోనే సత్తా చాటుతున్న డాక్టర్ అంజిరెడ్డి రివర్ హాస్పిటల్

**అరుదైన ఆపరేషన్ విజయవంతం**






మిర్యాలగూడ మార్చి 22 (వాయిస్ టుడే) అరుదైన ఆపరేషన్ విజయం చేసిన సంఘటన నల్గొండ జిల్లా మిర్యాల గూడ పట్టణంలో జరిగింది. వివరాల్లో కెలితే వేములపల్లి మండలం మొల్కపట్నంకు చెందిన వెంకన్న గత మూడు రోజులుగా తీవ్రమైన కడుపునొప్పి, పసరుతో కూడిన వాంతులతో బాధపడుతూ మిర్యాలగూడలో ఒక ఆసుపత్రికి వెళ్లగా వారు పెద్ద ఆసుపత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. పట్టణంలో అన్ని సౌకర్యాలు కలిగిన, అతిపెద్ద ఆసుపత్రి అయిన డా. అంజిరెడ్డి రివర్ ఆసుపత్రికి రావడం జరిగింది. తక్షణమే వైద్యబృందం స్పందించి, చిన్న పేగు చెడిపోయినట్లుగా గుర్తించి, అత్యవసర శస్త్ర చికిత్సా చేయాల్సిందిగా సూచించారు. ప్రముఖ గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్ సర్జన్ డా. లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైద్య బృందం సుమారుగా మూడు గంటలు శ్రమించి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం డా. లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూర్తిగా చెడిపోయిన చిన్న పేగును 50 సెంటీమీటర్స్ వరకు తొలగించి స్తోమ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం అతను ఐసియూ లో రికవరీలో ఉన్నారని చెప్పారు. ఆసుపత్రి ప్రారంభించిన అనతికాలంలోనే ఇలాంటి పెద్ద శస్త్ర చికిత్సాలు చేస్తూ, అందరికి అత్యవసర వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు.



## లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న దానం నాగేందర్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: దానం నాగేందర్ శాసనసభ్యులు, ఖైరతాబాద్ వారు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు ఆధ్వర్యములో దర్శన ఏర్పాట్లు గావింపబడినవి. దర్శనానంతరము వేదాశీర్వచనం ప్రసాదము అందజేయబడినది

## యాదగిరిగుట్ట కొండపైన కూచిపూడి

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట ఈరోజు తేది: 22-03-2 025న పతాంజలి కూచిపూడి కళాక్షేత్రం (శ్రీ దేవరకొండ శ్రీనివాసరావు ) హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్యం కార్యక్రమం నిర్వహింపబడింది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా ము.

